ANDHRA JYOTI, VIJAYAWADA Regd No. H. 543

దినపత్రిక ★★★ Telephones 74212, 74343

పెప్స్ & జాంబక్

ఓ.ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి వారి పెప్స్ (దగ్గు నివారణబిళ్ళలు) మరియు జాంబక్ (చర్మరోగనివారణ లేపనము) అమ్మకం చేయుటకు ఆంధ్రప్రదేశ్‌లో స్టాకిస్టులుగా నియమింపబడినట్లు తెలియజేయుటకు మిక్కిలి ఆనందించుచున్నాము. వర్తకులను తమ ఆర్డరు ఈ దిగువ లిరువానాను పంపించవలసినదిగా కోరుచున్నాము.

మానేపల్లి నాగేశ్వరరావు & కో,

భీమవరం — ప॥ గో॥ జిల్లా.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

రు. 1,116/-లు బహుమానం

శుక్ల కేరళ హస్త సాముద్రిక జ్యోతిషుని అడ్రసు కావలెను. తెలిసినవారు దిగువ అడ్రసుకు తెలియపరచ గోర్తాము.

వి. రాఘవయ్య,
C/o. దుర్గా రైస్ మిల్లు, పోస్ట్ నెం 125.
కంగానమ్మపేట. తెనాలి-2
గుంటూరు జిల్లా - ఆంధ్రప్రదేశ్

122893

సంపుటి 13 : : సంచిక 80 | విజయవాడ, సెప్టెంబరు 20, 1972 బుధవారం | 6 పేజీలు : : 18 పైసలు (Inclusive of Excise Duty)

రాష్ట్ర ఉద్యోగులకు ప్రత్యేక గృహనిర్మాణ పథకం

నాల్గవ వంతు ముందే చెల్లిస్తే ఏడాదిలోగా ఇళ్ళు సిద్ధం చేయడానికి హౌసింగ్‌బోర్డు నిర్ణయం

లోకం తీరు

"ఈ మందు పనిచేస్తుందో లేదో చెప్పలేముగాని, ప్రాణాపాయం రాదని మాత్రం గ్యారంటీ ఇవ్వగలం"

అక్టోబరు తొమ్మిదవ తేదీలోగా దరఖాస్తులు చేరాలని ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 19—

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు ప్రత్యేక గృహ నిర్మాణ పథకాన్ని నవంబరు ఒకటవ తేదీ నుంచి హౌసింగ్‌బోర్డు అమలు పర్చుతుంది.

ఇంట సగరాలలోగాని, జిల్లా ప్రధాన కేంద్రాలు లేక తాలూకా ప్రధాన కేంద్రాలలోగాని స్వంత ఇళ్ళు లేని ప్రభుత్వోద్యోగులకు ఈ పథకంవల్ల ఇళ్లు లభిస్తాయి.

ఈ పథకంలో చేరగోరువారు ప్రతినెల తమకు వచ్చే ఇంటి అద్దె భత్యాన్ని నెలకు 36 రూపాయల వంతున అయిదు సంవత్సరాలకు సరిపడే పూర్తి మొత్తాన్ని గాని లేదా అందులో కొంత అయినా గాని ముందుగా డిపాజిట్ చేయాలి. అయితే వారు డిపాజిట్ చేసే మొత్తం కట్టించుకొనబోయే ఇంటికి అయ్యే వ్యయంలో నాల్గవ వంతుకు సమానమై వుండాలి. మిగిలిన మొత్తాన్ని హౌసింగ్ బోర్డు భరిస్తుంది.

కనీసం ఎది దరఖాస్తులైనా వస్తే పథకం అమలు జరుగుతుంది.

భూమిని సేకరించడానికి, అయిదు సంవత్సరాల వ్యవధిలో ఇళ్ళ నిర్మాణం పూర్తి చేయడానికి హౌసింగ్ బోర్డు చర్యలు గైకొంటుంది. అయితే నాల్గవ వంతు ముందే చెల్లించేవారికి ఏడాది లోపుగానే ఇల్లు కట్టించి ఇస్తుంది.

ఈ పథకంలో చేరగోరు ప్రభుత్వోద్యోగులు నియమితమైన దరఖాస్తులను అక్టోబరు తొమ్మిదవ తేదీ లోగా సెక్రటరీ, హౌసింగ్ బోర్డుకు దాఖలు చేయవచ్చు.

హాంకాంగ్, సెప్టెంబర్ 19— చైనా, జపాన్ సంబంధాలను మెరుగుపరచడం వల్ల ఆసియాలో ఉద్రిక్తత తగ్గుముఖంది. ప్రపంచశాంతికి దోహదమవుతుందని చైనా ప్రధాని చౌఎన్-లై అన్నారు.

భద్రావతిలో పోలీస్ కాల్పులు

ఒకని మరణం : మరొకరికి గాయాలు

బెంగుళూరు, సెప్టెంబర్ 19— భద్రావతి మైసూరు ఉక్కు కర్మాగారం కార్మికులు నేటి ఉదయం దౌర్జన్య దర్శలకు పాల్పడిన సందర్భంలో పోలీసులు కాల్పులు జరపగా ఒకరు మరణించారు. మరొకరికి గాయాలు తగిలినవి.

కరవుభత్యం హెచ్చించాలని, బోనస్ కావాలని కార్మికులు గతకొద్దిరోజులుగా ఆందోళన చేస్తున్నారు

ఫ్యాక్టరీని మూసివేస్తున్నట్టు యాజమాన్యం నోటీసు ఇవ్వడంతో కార్మికులు రెచ్చిపోయి ఊరేగింపు ప్రారంభించారని తెలుస్తున్నది. వీరిలో కొందరు బస్సులకు ఇతర వాహనాలకు నిప్పంటించడానికి ప్రయత్నించగా పోలీసులు తోక్యంచేసుకున్నారని తెలుస్తున్నది. కొందరు పోలీసులకు కూడా గాయాలు తగిలినట్టు హోంశాఖ కార్యదర్శి తెలిపారు.

పరిస్థితి అదుపులో వున్నట్టు ఆయన చెప్పారు.

పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ సి. వి. ఎస్.రావు, ఫ్యాక్టరీచైర్మన్ శ్రీ చంద్రప్ప పాటిల్ కూడా భద్రావతి వెళ్ళారు.



"కోతికి కొబ్బరికాయ"

కాశ్మీర్ మునిసిపల్ ఎన్నికలలో తమ విజయాన్ని పురస్కరించుకుని, భారత ప్రభుత్వం తమ భావాలను మన్నించకపోతే దాన్ని ప్రతిఘటించగలమని షేక్ అబ్దుల్లా హెచ్చరించారు

తిరిగి ఆందోళనకు రాష్ట్ర ఎన్.జి.ఓ.ల నిర్ణయం

అక్టోబరు మూడవతేదీలోగా ఏర్పాట్లతో సిద్ధం కావాలని వివిధశాఖలకు రాష్ట్రసంఘం ఆదేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 19—

అవిచ్ఛిన్నంగా ధరలు పెరిగిపోతున్నందుకు, తమ కోర్కెలను తీర్చడానికి ప్రభుత్వం విముఖంగా వున్నందుకు నిరసనగా పెద్దఎత్తున, నిలకడగా ఆందోళన జరపడానికి అక్టోబరు మూడవతేదీలోగా సన్నాహాలు చేయాలని రాష్ట్ర ఎన్. జి. ఓ.ల సంఘం నిర్ణయించింది.

సంఘం కార్యవర్గం రెండు రోజులపాటు సమావేశమై అలా నిర్ణయించింది. ఆ సమావేశం ఆదివారంనాడు ముగిసింది.

పోరాటానికి జిల్లా శాఖలు, తాలూకా శాఖలు సభ్యులను ఆందోళనకు ఉద్యుక్తులుగా చేయవలసిందని కార్యవర్గం ఆదేశించింది.

నాటి సమావేశానికి శ్రీ బి. బి. రామకృష్ణారావు అధ్యక్షత వహించాడు.

ఈనెలలోగాని, వచ్చే నెలలోగాని ముల్కీ విభజనలపై సుప్రీంకోర్టు ప్రకటించగల తీర్పు దృష్ట్యా, సర్వీసుల విలీనీకరణలవల్ల ఏర్పడే సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి సముచిత పథకం రూపొందించాలని కార్యవర్గం సూచించింది.

రాష్ట్ర మండలి సమావేశం కూడా జరుగుతుంది.

ఆగస్టు నుంచి కేంద్ర ప్రభుత్వోద్యోగులకు కరవు భత్యం పెరుగబడిన్న వారసు కార్యవర్గం గుర్తించింది. అంతేగాక రాష్ట్రోద్యోగుల సర్వీసులను క్రమబద్ధంచేయాలని, కేంద్రంతో సమానంగా ఇంటిఅద్దె భత్యం, సిటీ అలవెన్సు ఇవ్వాలన్న తమ కోర్కెలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకపోవడాన్ని కూడా ఎన్. జి. ఓ.ల కార్యవర్గం గమనించింది.

ఈ కోర్కెలను తక్షణమే ప్రభుత్వం తీర్చకపోతే పోరాటం జరపడం కూడా అవసరమని రాష్ట్ర ఎన్. జి. ఓ.ల సంఘం భావించింది.

ఎన్.జి.ఓ.ల సంఘమే ఈ విషయంలో సంప్రతింపులు జరిపే సంఘమని ఎలెక్ట్రిసిటీ బోర్డులో పని చేస్తున్న ఉద్యోగులకు కార్యవర్గం తెలియజేసింది.

క్రొత్తగా ఏర్పడిన విద్యుత్ ఉద్యోగుల సంఘంతో ఎట్టి సంబంధం కూడా ఈ ఎన్. జి. ఓ. ల సంఘానికి లేదని కార్యవర్గం స్పష్టం చేసింది.

కడచిన శనివారంనాడు శ్రీ బి. బి. రామకృష్ణారావు నాయకత్వాన ఒక ప్రతినిధి వర్గం రాష్ట్రపతిని కలుసుకొన్నది.

రాష్ట్రంలో ప్రభుత్వోద్యోగుల పరిస్థితి గురించి, ముఖ్యంగా హైదరాబాద్‌లో గల ఉద్యోగుల పరిస్థితి గురించి వినతిపత్రం సమర్పించింది.

సర్వీసుల విలీనీకరణలో ఆంధ్ర ఉద్యోగులకు అన్యాయం జరుగుతున్నదని, నగరంలో ఆంధ్ర ఉద్యోగులపై అదారపడే వారికి విద్య, ఉద్యోగవకాశాలు లేకుండా పోతున్నాయని ఫిర్యాదు చేశారు.

ఆంధ్ర ఉద్యోగుల సమస్యలను పరిశీలించడానికి ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని కోరారు.

వినతిపత్రాన్ని పరిశీలించి సముచిత చర్యలు గైకొనవలసిందిగా ముఖ్యమంత్రిని ఆదేశించగలనని రాష్ట్రపతి హామీఇచ్చారు.

శ్రీశైలం సమీపాన అణు విద్యుత్ కేంద్రం

అవకాశాలున్నాయని విజయవాడ విలేకరుల గోష్ఠిలో డాక్టర్ కె. ఎల్. రావు వెల్లడి

దేశంలో దుర్భిక్ష నివారణ కార్యక్రమాలకు 150 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, సెప్టెంబరు 19—

దక్షిణాదిన మరొక విద్యుత్ కేంద్రం నెలకొల్పుతారని, దానిని ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైలంవద్ద ఏర్పాటు చేయడానికి అవకాశాలున్నాయని కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడిక్కడ చెప్పారు.

శ్రీశైలం ప్రాజెక్టు ప్రాంతం అణు విద్యుత్ కేంద్రం స్థాపనకు ఆదర్శప్రాయమైన ప్రదేశమని ఆయన విలేకరుల గోష్ఠిలో చెప్పారు.

శ్రీశైలంవద్ద బారినంత నీరు వున్నదని, ఇతర సౌకర్యాలన్నీ లభిస్తాయని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి కొరత తీవ్రంగా వున్నదని, రాష్ట్ర అభివృద్ధికి ప్రాముఖ్యంచేయాలని ఈ విషయం ముఖ్యంగా గమనించాలని శ్రీ రావు అన్నారు.

విద్యుచ్ఛక్తి పథకాలు పూర్తి కావడానికి అయిదు సంవత్సరాలు పడతాయని అందువల్ల వాటిని తగినంత ముందుగా ప్రారంభించాలని ఆయన సూచించారు.

ఉత్తరాదిని కూడా ఒక అణువిద్యుత్ కేంద్రం నెలకొల్పుతారని, వీటికి స్థల నిర్ణయం, సెలక్షన్ కమిటీ పరిశీలన జరిపి, విచేదిక సమర్పించిన తరువాత కాని జరగదని మంత్రి వివరించారు.

దేశంలో కొన్ని గనులు కొన్ని దశాబ్దాలలో బాగా అవుతున్నందువల్ల ముందిముందు అణువిద్యుత్ కేంద్రాలే ప్రధానంగా విద్యుదుత్పాదన చేస్తాయని ఆయన చెప్పారు. అణుశక్తి రంగంలో విస్తృతమైన పరిశోధన జరుగుతున్నందు వల్ల అణువిద్యుత్ ఉత్పత్తి విధానాలలో శీఘ్రగతిని మార్పు వస్తూ వుంటుందని డాక్టర్ కె. ఎల్. రావు అన్నారు.

విద్యుదుత్పత్తిలో కొత్తరకం "ఫుల్ సెల్" అనబడే ఏకేంద్రీకరణ విధానం రూపొందించబడుతున్నట్టు తెలుస్తున్నదని, దీనివల్ల ఒకే సెల్‌ద్వారా రెండు, మూడు పంపుసెట్టుకు విద్యుత్ సరఫరా చేయవచ్చునని ఆయన చెప్పారు. ఇది అన్ని గ్రామాలకు చెలుసుచేటట్టుగా వుంటుందని ఆయన వివరించారు.

దుర్భిక్షం

దుర్భిక్ష పరిస్థితిని గురించి ప్రస్తావించి భయోత్పాతం సృష్టించడం అభిలషణీయం కానప్పటికి, పరిస్థితి మిక్కిలి తీవ్రంగా వున్నమాట వాస్తవమని ఆయన చెప్పారు. దుర్భిక్షం ఫలితంగా రిజర్వాయర్లలో నీరు తగ్గిపోయి, విద్యుచ్ఛక్తి, ఆహారం కొరత ఏర్పడిందని డాక్టర్ రావు వివరించారు.

విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులను పూర్తిచేయకపోతే రాష్ట్రం సంవత్సరంకూలా విద్యుత్ కొరతను ఎదుర్కొనవలసివస్తుందని ఆయన చెప్పారు.

30 కోట్లు అవసరం

కొత్తగూడెం విద్యుత్ పథకం, దిగువ సీలేరు, నాగార్జున సాగర్ ప్రాజెక్టులను రెండు మూడు సంవత్సరాలలో అనగా 1974—75 లోగా పూర్తి చేయడానికి సుమారు 30 కోట్లు అవసరమని ఆయన అన్నారు.

రామగుండం వద్ద కేంద్ర విద్యుత్‌స్టేషన్ నెలకొల్పే విషయం ప్రభుత్వం పరిశీలనలో వున్నదని ఆయన వెల్లడించారు.

విజయవాడవద్ద థర్మల్‌స్టేషన్

విద్యుత్ సరఫరాకు కేంద్ర స్థానమైన విజయవాడవద్ద (ఇబ్రహీంపట్నం) నెలకొల్పే థర్మల్ స్టేషన్ 1978 నాటికి పూర్తి కాగలదని కేంద్ర మంత్రి చెప్పారు.

శ్రీశైలం ప్రాజెక్టునుకూడా ముందుగా పూర్తిచేయాలని ఆయన అన్నారు. ఈ పథకాలన్నీ పూర్తి అయినాడు 1980 నాటికి ఆంధ్ర ప్రదేశ్ విద్యుదుత్పత్తిలో ఇప్పటి తమిళనాడు స్థాయిని చేరుకొనగలదని ఆయన వివరించారు.

ఆంధ్రప్రదేశ్ కృషిని హెచ్చించి విద్యుచ్ఛక్తి ఉత్పత్తిపై కృషిని కేంద్రీకరించాలని ఆయన సూచించారు.

"క్రొత్త యూనివర్సిటీకాదు విద్యుత్ కేంద్రాలు కావాలి"

"నన్ను అడిగితే క్రొత్త యూనివర్సిటీలు ప్రారంభించను. ఒక విద్యుత్ కేంద్రం నిర్మిస్తాను" అని డాక్టర్ రావు అన్నారు.

"విద్యుచ్ఛక్తి, సాగునీటివసతుల సృష్టికి మనం ఈ నాడు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాం. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో కొన్ని కొరతలు తప్పనిసరి. అంటే, విద్యుచ్ఛక్తి ఆహారం కొరత సహించరానివి" అని ఆయన పేర్కొన్నారు.

దుర్భిక్ష నివారణకు 150 కోట్లు

ఈ సంవత్సరం దుర్భిక్ష నివారణకు, అధికాహారోత్పత్తికి 150 కోట్లు వెచ్చిస్తున్నామని, అందులో ఈ సమస్యలను దేశంలోని ప్రధానమైన అన్ని వనరులను పరస్పరం కలపడం ద్వారా శాశ్వతంగా పరిష్కరించే కార్యక్రమం చేపట్టాలని ఆయన అన్నారు.

ఈ దేశంలో దుర్భిక్ష పరిస్థితి శాశ్వతంగా తొలగించడానికి గంగా కావేరి సదుపాయానికి సరఫరాచేసిన ఆర్థికపు గ్రిడ్ రూపు దిద్దుకుంటున్నదని డాక్టర్ కె. ఎల్. రావు ప్రకటించాడు.

ఉగాండా సరిహద్దులకు టాంజానియా సైన్యాలు

బుకోబా పట్టణంపై విమాన దాడి అనంతరం దారెస్‌సలాం చర్య

దార్‌ఎస్‌సలాం, సెప్టెంబరు 19—

ఉగాండా దాడిని త్రిప్పికొట్టడానికి టాంజానియా సైన్యం వాయువ్య సరిహద్దులకు చేరుతున్నట్టు టాంజానియా రేడియో గత రాత్రి ప్రకటించింది.

టాంజానియాపై దురాక్రమణ జరిగితే శత్రు సైనికులను ప్రతిఘటించడానికి ఈ సేనలను పంపుతున్నట్టు రేడియో వెల్లడించింది.

పదాతి దళం, మోర్టార్ దళంతో పాటు వేలు మంది సైనికులను సరిహద్దులకు పంపుతున్నట్టు అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది.

ఉగాండా సరిహద్దులను దాటవలదని ఈ సేనలకు గట్టిగా ఆదేశించినట్టు తెలుస్తున్నది.

సంవత్సరం క్రితం టాంజానియా, ఉగాండా సైనికుల మధ్య సాయుధ సంఘర్షణ జరిగిన ముకుకాల సరిహద్దు గ్రామాన్ని టాంజానియా ప్రజా రక్షణ దళాలు సమీపిస్తున్నట్టు రేడియో ప్రకటించింది.

మాజీ ఉగాండా సైనికుల పట్టివేత

ముగ్గురు మాజీఉగాండా సైనికాధికారులు, ఇరువురు ఉగాండా పౌరులు సైనికులు ఉగాండా పోరాటంలో పరణించడమో, పట్టబడడమో జరిగిందని కంపాలాలో ప్రభుత్వ రేడియో వెల్లడించింది.

ఈ అయిదుగురికి మాజీ ప్రెసిడెంట్ మిల్టన్ ఒబోటోలో సంబంధాలున్నాయని వెల్లడించారు.

కికాగబద్ధ పరణించిన 80 మంది శత్రు సైనికులలో వీరు వున్నారని రేడియో ప్రకటించింది.

ఈ ఇరువురు అధికారులు అమీన్ పదవికి వచ్చిన తరువాత టాంజానియా పారిపోయారని రేడియో వెల్లడించింది.

దాడి చేసిన సైన్యం పారిపోయిన తరువాత ముగ్గురు ఇజ్రాయెలీల శవాలు కనుగొన్నట్టు ఉగాండా చేసిన ఆరోపణను ఇజ్రాయెల్ అధికారులు ఖండించారు.

ఈ ప్రకటనలో విజంలేదని అధికారులు వివరించారు. ఈ పోరాటంతో ఇజ్రాయెలీలకు సంబంధం లేదని వీరు అన్నారు.

ఉగాండా అసియన్‌లకు ఇరాన్‌లో ఆశ్రయం

ఉగాండానుంచి బహిష్కరించబడిన ఆసియన్‌లకు ఆశ్రయం కల్పించడానికి ఇరాన్ నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

వారు ఆశ్రయం కల్పించగలవారి సంఖ్య గురించి ప్రభుత్వం యోచిస్తున్నట్టు విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

ఇండియా నిర్ణయంపట్ల బ్రిటన్ హర్షం

ఉగాండా నుంచి బహిష్కరించబడిన ఆసియన్‌లకు శాశ్వతాశ్రయంకల్పించడానికి ఇండియా చేసిన నిర్ణయంపట్ల బ్రిటన్ హర్షం వెలిబుచ్చింది.

ఈ శాశ్వతాశ్రయంపట్ల బ్రిటన్ ఆసియన్‌లు బ్రిటన్‌కు చేరడానికిగలహక్కుభంగం కాదని భారత ప్రభుత్వం ప్రకటించింది.

టాంజానియా పట్టణంపై తిరిగి ఉగాండా విమానాల దాడి

దారెస్సలాం, సెప్టెంబర్ 19— ఉగాండా యుద్ధ విమానాలు నేడు తిరిగి బుకోబా నగరమీద వున్న బుకోబా అనే టాంజానియా పట్టణంపై బాంబులు వేశాయి.

నిన్న జరిగిన బాంబింగ్‌లో మృతుల సంఖ్య తొమ్మిదికి పెరిగింది. మరి 20 మంది గాయపడ్డారు.

226 మంది పాకిస్తానీ పౌరుల అప్పగింత

ఇండో-పాక్ రెడ్‌క్రాస్ అధికారుల పర్యవేక్షణ క్రింద ఢిల్లీ చర్య

జలంధర్, సెప్టెంబర్ 19—

కడచిన డిసెంబర్ యుద్ధ సమయంలో డిఫెన్‌చేయబడ్డ పాకిస్తాన్ పౌరులలో 226 మందిని నేడు భారత అధికారులు వాఘా సరిహద్దు చౌకీవద్ద పాకిస్తాన్ అధికారులకు అప్పగించారు.

అయితే, వీరిలో ఇద్దరు పౌరులను మాత్రం స్వీకరించడానికి పాకిస్తాన్ అధికారులు నిరాకరించారు. వీరిలో ఒకరు మూగవాడు. చెవిటివాడు. వీరిని పాకిస్తానీ పోలీసులు రెవిన్యూ అధికారులు గుర్తించలేకపోయారు.

డిఫెన్ చేయబడినవారి అప్పగింత కార్యక్రమం ఇండియా, పాకిస్తాన్‌లకు చెందిన రెడ్‌క్రాస్ అధికారుల పర్యవేక్షణ క్రింద సాగింది. ఇందులో ప్రెస్ రాయబార కార్యాలయం ప్రతినిధి కూడా పాల్గొన్నారు. ప్రపంచ రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధి కూడా పర్యవేక్షించారు.

లాహోర్ నుంచి ఇక్కడికి వచ్చిన పశ్చిమ పంజాబ్ ముఖ్యమంత్రి మాలిక్ మెరాజ్‌ఖాలిద్ డిఫెన్యూలను స్వీకరించారు.

ఈ రోజున అప్పగించబడ్డ పౌరులందరు షక్కర్‌గర్ రంగంలో ఇండియా సేనలు నిర్బంధంలోకి తీసుకున్నవారు.

పార బైదీలను కరుర్తాలా నుంచి సరిహద్దు స్థావరం వద్దకు ప్రత్యేక బస్సులలో తీసుకువచ్చారు. వీరిని నిన్నటి వరకు కరుర్తాలా జైలులో నిర్బంధించి వుంచారు.

నేటి అప్పగింతకు కొలది గంటలముందు అప్పుతసర్ డిప్యూటీ కమిషనర్, సీనియర్ పోలీస్ సూపరింటెండెంట్ పాకిస్తానీ అధికారులతో చర్చలు జరిపారు.

మంత్రి శ్రీ సుబ్బారాయుడు ఆరోగ్య పరిస్థితి

హైదరాబాద్, సెప్టెంబర్ 19— మరి కొంతకాలంపాటు విశ్రాంతి తీసుకొనవలసిందిగా రాష్ట్ర సివిల్ సప్లయిస్ మంత్రిని వైద్యులు ఆదేశించారు.

ఆయన సుస్తీ నుంచి కోలుకున్నారు.

తల త్రిప్పుడుగా వున్నందువల్ల ఆయన ఆగస్టు మూడవ తేదీన ఉస్మానియా ఆసుపత్రిలో చేరారు.

వారం రోజులపాటు ఆయనను పరీక్షించి విశ్రాంతి తీసుకొనాలని మంత్రి ఆదేశించారు. అప్పటినుంచి శ్రీ సుబ్బారాయుడు ఆసుపత్రిలోనే వున్నారు.

గయ జిల్లాలో ప్రధాని పర్యటన

జనసంఘం కార్యకర్తలచే నల్ల జండాల ప్రదర్శన

గయ, సెప్టెంబరు 19— గయ జిల్లాలో కరవు పరిస్థితిని పరిశీలించడానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అరుదెంచిన ప్పుడు జనసంఘం కార్యకర్తలు జైయిన్‌నాథ్‌పూర్ గ్రామంలో నల్ల జండా ప్రదర్శనలు జరిపారు.

జిల్లాను కరవు ప్రాంతంగా ప్రకటించాలని, ధరలు పెరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

శ్రీమతి ఇందిరా గాంధి పెక్కు గ్రామాలలో పర్యటించి కరవు పరిస్థితిని పరిశీలించారు.

విద్యా ప్రణాళిక ముసాయిదా

కేంద్రం పథకానికి రాష్ట్రాల ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19— అయిదవ ప్రణాళికలో విద్యాభివృద్ధి కోసం కేంద్రం తయారుచేసిన 3,200 కోట్ల రూపాయల పథకాన్ని రాష్ట్రాల విద్యాశాఖ మంత్రులు ఆమోదించారు.

కేంద్ర విద్యావిషయక సలహా మండలి ఈ ఆమోదాన్ని ఇచ్చింది. మండలి రెండు రోజుల సమావేశం నేడిక్కడి ముగిసింది.

సమావేశంలో చర్చించిన అధ్యయన పత్రంలోవున్న నిర్దేశక సూత్రాలు అధారంగా అయిదవ ప్రణాళికలో విద్యాభివృద్ధి కోసం అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు డిసెంబరునాటికల్లా ప్రతిపాదనలు ఎంపాలని మండలి నిర్ణయించింది.

ధరల సూచిక

హైదరాబాద్, సెప్టెంబర్ 19— గత జులై నెలలో వినియోగదారుల ధరల సూచిక రాష్ట్రంలోని వివిధ పట్టణాలలో ఈ క్రింద విధంగా వుంది. 1960 లో 100 పాయింట్లు ప్రాతిపదికపై ఈ సూచిక తయారుచేశారు.

హైదరాబాద్ 207, విశాఖపట్నం 190, రాజమండ్రి 203, అనంతపురం 210, కరీంనగర్ 200, చిత్తూరునగర్ 198, కాకినాడనగర్ 188.

ప్రభుత్వవాణిజ్యసంస్థద్వారా ఉప్పుడు బియ్యం విడుదల

—రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 19—

రాష్ట్రంలోని ఉప్పుడు బియ్యాన్ని విడుదల చేయడానికి తన ప్రతినిధిగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించినట్టు సివిల్ సప్లయిల శాఖమంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు నేడిక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

దీనితో కడచిన రెండేళ్ళుగా రైస్ మిల్లర్ల వద్ద చేరుకొనిపోయిన ఉప్పుడు బియ్యం నిల్వలను—సుమారు 18,000 టన్నుల బియ్యాన్ని విడుదల చేయడానికి ఎట్టకేలకు అవకాశం కలిగింది.

స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ అధికారులతో, రైస్ మిల్లర్లతో ఉప్పుడు బియ్యాన్ని విడుదలచేసే పద్ధతి గురించి మంత్రి విడివిడిగా చర్చలు జరిపారు.

మిల్లర్లనుంచి ఏ రేటు ప్రకారం సరకును కొనుగోలు చేయడానికి ప్రభుత్వ వాణిజ్య సంస్థ (స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్) నిర్ణయిస్తుంది. పశ్చిమబెంగాల్, గోవా, కేరళ రాష్ట్రాలకు చెందిన వారైతే తప్ప రాష్ట్ర ప్రభుత్వాలనుంచి నిరాక్షేపణ పత్రాలనుకొంటారు. సరకు కొనుగోలు చేయడానికి ముందుకు వచ్చేవారి నుంచి రాబడి ప్రతిపాదనలను కూడా పరిశీలిస్తుంది.

ఉప్పుడు బియ్యం విక్రయం ప్రయివేట్ భాగాలో కాకుండా ప్రభుత్వం భాగాలో జరగాలని ఇండియా ప్రభుత్వం పట్టుపట్టిన కారణంగా వాటిని ఎగుమతి చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి, రైస్ మిల్లర్లకు ఏడాది నుంచి లేని ఒకసమస్యగా వుండూ వచ్చిన విషయం పాఠకులకు విదితమే.

ప్రెసిడెంట్ టిటోతో శ్రీ డాంగే సమావేశం

బెల్‌గ్రేడ్, సెప్టెంబర్ 19— ఇండియా కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్.ఎ. డాంగే నిన్న ఇక్కడి ప్రెసిడెంట్ టిటోతో సమావేశం జరిపారు.

మార్షల్ టిటో యుగోస్లావ్ కమ్యూనిస్టు లీగ్ అధ్యక్షుడుగా కూడా వున్నారు. శ్రీ డాంగే అంతకుముందు లీగ్ ప్రధాన కార్యదర్శిగా స్టేర్ దోలాంకోను కూడా కలుసుకున్నారు.

1972 సెప్టెంబర్ 20 బుధవారం
శ్రీ పరీధావినామ సంవత్సర భాద్రపద శుద్ధ ద్వాదశి
ద్వాదశి: సా॥ 3–49 శ్రవణం: ఉ॥ 7–22
వర్జ్యం: రా॥ 11–17 నుంచి 12–51 వరకు
* * * *
1972 సెప్టెంబర్ 21 గురువారం
శ్రీ పరీధావినామ సంవత్సర భాద్రపద శుద్ధ త్రయోదశి
త్రయోదశి: సా॥ 2–23 ధనిష్ట: ఉ॥ 6–54
శతభిషం: ఉ॥ 5–44
వర్జ్యం: సా॥ 1–45 నుంచి 3–16 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

విద్యపై పెట్టుబడి

"విద్య లేనివాడు వింత పశువు" అన్నారు. ఇది వ్యక్తుల కెంతగా వర్తిస్తుందో, దేశాలకు కూడా అంతే వర్తిస్తుంది.

ఏ దేశం సర్వతోముఖాభివృద్ధికైనా విద్య పునాదివంటిది. విద్యావ్యాప్తినిబట్టి ఒక దేశం అభివృద్ధిని గ్రహించవచ్చు. అభివృద్ధి చెందిన పాశ్చాత్య దేశాలు సాధించిన దాదాపు సంపూర్ణ విద్యావ్యాప్తి ఇందుకు ఉదాహరణ.

స్వాతంత్ర్య సిద్ధి తర్వాత విద్యారంగంలో మనదేశం పురోగమించకపోలేదు. విద్యావంతుల శాతం సుమారు రెట్టింపు పెరిగింది. 1971 జనాభా లెక్కలనుబట్టి దేశంలో నూటికి సుమారు 30 వంతుల మంది అక్షరాస్యులు. అయినా, ఇది సంతృప్తికరమైన అభివృద్ధి కాదని వేరే చెప్పనక్కరలేదు. మొత్తం జనాభాలో సుమారు 38 కోట్ల 60 లక్షల మంది నిరక్షరులు కావడం ఎంతైనా నిరుత్సాహం కలిగిస్తుంది. అందువల్ల విద్యావ్యాప్తికి అధిక ప్రాధాన్య మివ్వవలసిన అవసరం వుంది.

అయిదవ ప్రణాళికలో 3200 కోట్ల రూపాయలను విద్యాభివృద్ధిపై వెచ్చించడానికి కేంద్ర విద్యా శాఖ పథకాలను రూపొందిస్తున్నది. మొత్తం అయిదవ ప్రణాళిక పెట్టుబడిలో ఇది పదవ వంతు. ఇది పెద్దమొత్తంగానే తోచవచ్చుగాని, ఇది విద్యాభివృద్ధి సాధనకు అవసరమైన కనీసపు పెట్టుబడి అని మొన్న న్యూఢిల్లీలో విద్యకు సంబంధించిన సలహా మండలి సమావేశంలో కేంద్ర విద్యా మంత్రి శ్రీ నూరుల్ హసన్ తెలియజేశారు.

విద్యకు ఇంతపెద్ద పెట్టుబడి పెట్టాలన్న ఆలోచన హర్షించదగిందే. అయితే, పెట్టుబడి మొత్తం ఒక్కటే ముఖ్యం కాదు. అది సద్వినియోగం కావడం, సత్ఫలితా లివ్వడం అంతకంటె ముఖ్యం. ప్రస్తుతం మన విద్యారంగంలో వున్నంత అవ్యవస్థ మరి ఏ ఇతర రంగంలోను లేదేమో. దీన్ని తొలగించడానికి బృహత్ప్రయత్నం జరగాలి.

మన విద్యావిధాన వైఫల్యం ఒక విషయంలో కొట్టవచ్చినట్టు కనిపిస్తున్నది. అది విద్యాధికులైనవారికి జీవనోపాధిని కల్పించలేకపోవడం. విద్యావంతులలో— నెకండరీ విద్యను ముగించినవారినుంచి ఇంజనీరింగ్, వైద్యం వంటి ఉన్నత విద్యలు అభ్యసించిన వారి వరకు—అన్ని స్థాయిలలో నిరుద్యోగం హెచ్చుతున్నది. ఇది మొత్తం విద్యా ప్రయోజనం పట్లనే నిరాశాసిస్పృహలకు కారణమవుతున్నది. విద్యకు విద్య మాత్రమే పరమార్థం కాదు. విద్య ఇటు వ్యక్తికి, అటు సమాజానికి శ్రేయస్సాధనమై వుండాలి. ఈదృష్టిలోనే విద్యా పథకాలను రూపొందించాలి.

అయిదవ ప్రణాళికలో సరిగా ఇట్టి విద్యా పథకాలనే రూపొందించబోతున్నట్టు కేంద్ర విద్యా మంత్రి మొన్నటి తమ ప్రసంగంలో తెలియజేశారు ప్రాథమిక స్థాయిలో విద్యావకాశాల విస్తరణకు అధిక ప్రాధాన్య మిచ్చినా, తర్వాతి స్థాయిలలో విద్యా స్వభావాన్ని మెరుగుపరచడానికి ఎక్కువ నిధులను కేటాయించబోతున్నట్టు ఆయన చెప్పారు.

ఆచరణలో ఈ ఆశయం ఏ రూపం ధరించనున్నదో, ఇందుకు మన విద్యా శాఖలు ఎట్టి పథకాలను రూపొందించనున్నదో తెలియదు. ఏమైనా ఒకటి మాత్రం నిశ్చయం. విద్యావిస్తృతిని ఇతర సమస్యలలో, ముఖ్యంగా ఆర్థికాభివృద్ధి సమస్యలలో సంబంధం లేని ప్రత్యేక సమస్యగా పరిగణించరాదు. ఆర్థికాభివృద్ధికి దాన్ని ఒక సాధనంగా భావించి, అందుకు తగిన విద్యా విధానాన్ని రూపొందించాలి. విద్య విస్తరిస్తుండగా దానిరోపాటు పెరుగుతోన్న నిరుద్యోగంకూడా విస్తరించే దుస్థితిని తొలగించాలి. అంటే విద్యను ఇప్పటివలె ఏ వాడి విషయాలలోనో ఒక్కణను పరిమితం చేయక, దాన్ని జీవనోపాధి సంపాదన కు రోడ్డుపడగల, సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడం చేయగల వివిధ వృత్తులలో శిక్షణకు విస్తరించాలి. అప్పుడే విద్యపై పెట్టి న పెట్టుబడి ప్రయోజనకరం కాగలదు.

10 ప్రాంతీయ సైనిక దళాలు

మైసూరు, తిరుచిరపల్లి రైల్వే డివిజన్లకు తరలింపు

మద్రాసు, సెప్టెంబర్ 19— మైసూరు, తిరుచిరపల్లి డివిజన్లలో 90 శాతానికి పైగా లోకో సిబ్బంది. ఇంకా సమ్మె కొనసాగిస్తున్నందువల్ల పది ప్రాంతీయ సైనిక దళాలను దక్షిణ రైల్వే అధికారులు ఆ డివిజన్లకు పంపించారు.

దక్షిణ రైల్వే ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఈ దళాలను ఉపయోగించడం ద్వారా స్వాధీనపరచుకున్న రైళ్ళనునడపగలమని ఆశిస్తున్నట్టుచెప్పారు.

సమ్మె ఉపసంహరణ తరువాత తిరుచిరపల్లి డివిజన్‌లో సమ్మెచేస్తున్న 756 మందిలో 24 మంది, మైసూరు డివిజన్‌లో 979 మందికి 20 మంది మాత్రమే తిరిగి పనిలో చేరినట్టు ఆ ప్రతినిధి చెప్పారు.

అన్ని డివిజన్లలోను మొత్తం 6712 మంది లోకో సిబ్బందిలోను దాదాపు 3228 మంది ఇంకా పనులలో చేరలేదని ఆ ప్రతినిధి చెప్పారు.

భూకమతాల గరిష్ఠ పరిమితి బిల్లు

లోపాల సవరణకు ఆందోళన జరపవలసిందని రాష్ట్ర కమ్యూనిస్టు నాయకుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 19— రాష్ట్ర లెజిస్లేచర్ ఇటీవల ఆమోదించిన భూ కమతాల గరిష్ఠ బిల్లును అవసరమైన సవరణలతో ఆందోళన చేయవలసిందిగా ప్రజాస్వామిక శక్తులకు ముగ్గురు కమ్యూనిస్టు నాయకులు విన్న ఒక సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

భూస్వాములు అక్రమ చర్యలకు తలపడకుండా అప్రమత్తతతో ఉండాలని కూడా ప్రజలకు వారు విజ్ఞప్తి చేశారు. అటువంటి చర్యలను బహిష్కరం చేయాలనికూడా వారు కోరారు.

రాష్ట్ర స్థాయిలో చట్టబద్ధ సమీక్ష సంఘాన్ని ఏర్పాటు చేయాలని. భూసంస్కరణల అమలు బాధ్యతను వాటిపట్ల విశ్వాసం ఉన్నవారికి అప్పగించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆ ప్రకటనపై రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ, రాష్ట్ర రైతుసంఘం అధ్యక్షుడు శ్రీ పైడి. కృష్ణారావు, రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. ఎల్లమందారెడ్డి సంతకాలు చేశారు.

సెలెక్టు కమిటీ స్థాయిలో, ప్రాంతీయ కమిటీ స్థాయిలో ఆ బిల్లును ప్రభుత్వం నీళ్ళుగార్చనదని వారు ఆరోపించారు.

దేవాదాయ, మత సంస్థల క్రింద ఉన్న 4.75 లక్షల ఎకరాల భూమికి ఈ బిల్లు వర్తించకుండా చేశారని, 12 లక్షల ఎకరాల సాగు భూమిని మెట్ట ప్రాంతంగా ప్రభుత్వం పరిగణించిందని వారు తెలియచేశారు.

"మా సమస్యలను పరిష్కరించండి"

ఆర్. టి. సి. జనరల్ మేనేజరుకు కండక్టర్ల సంఘం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 19— తమ సమస్యలు పరిష్కరించవలసిందని. తమ ఇబ్బందులను తొలగించవలసిందిని కోరుతూ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జనరల్ మేనేజరుకు కండక్టర్ల సంఘం తరపున ఒక విజ్ఞప్తి పత్రం సమర్పించారు.

ఆ సంఘ ప్రధాన కార్యదర్శి నిన్న చేసిన ఒక పత్రికా ప్రకటనలో, తమ కోర్కెలను నెరవేర్చకపోతే, తట్టబద్ధ చర్యలు తీసుకోవలసి వస్తుందని తెలియచేశారు.

సర్వీసునుంచి సస్పెండ్ చేసిన, తొలగించిన కండక్టర్లనందరినీ తిరిగి పనిలోకి తీసుకోవాలన్న కోర్కెకూడా వారి కోర్కెలలో వున్నది.

ఒంగోలు జిల్లా గ్రామంలో ధాన్యం దోపిడీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 19— ఒంగోలు జిల్లా సంతరూపూడి గ్రామంలో గత శనివారంనాడు 50 మందితోకూడిన ఒకగుంపు 58 బస్తాల ధాన్యాన్ని దొంగతనం చేసినట్టు పోలీసు ప్రధాన కార్యాలయానికి అలస్యంగా అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

దుంగకూలు సమీపాన తుపాకు కారణంగా 48 గంటలు వ్యవధిలో సమ్రాంలో మూడు హత్య ఘటనలు తోడాపడినట్టు తెలుస్తున్నది.

"శ్రామికవర్గాలు సాగించిన పోరాటానికి విజయం"

బోనస్ సమస్యపై కేంద్రం నిర్ణయం గురించి వివిధ కార్మిక నాయకుల వ్యాఖ్య

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19—

బోనస్ సమస్యపై ప్రభుత్వం చేసిన నిర్ణయం శ్రామిక వర్గం, పార్లమెంటు లోపల, వెలుపల జరిపిన పోరాటానికి విజయమని పలువురు కార్మిక నాయకులు వర్ణించారు.

శ్రీ మధుదండావతే తెచ్చిన బోనస్ సవరణ బిల్లును పార్లమెంటులో తిరస్కరించిన ప్రభుత్వం, దేశంలోని కార్మికుల సమిష్ట కర్మ ఫలితంగా వాస్తవమైన నిర్ణయం చేసిందని సోషలిస్టు పార్టీ కార్యాలయం చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అయితే, ప్రభుత్వం నిర్ణయం ప్రభుత్వ సంస్థలలో పనిచేసే ఉద్యోగులపట్ల భేదభావం చూపుతున్నదని ఆ ప్రకటనలో విమర్శించారు.

శ్రీ రామానుజం హర్షం

ప్రభుత్వ నిర్ణయం పట్ల ఐ.ఎన్.టి.యు.సి. కార్యదర్శి శ్రీ రామానుజం హర్షం వెలిబుచ్చారు.

ఇది సాహసోపేతమైన, అభ్యుదయకరమైన నిర్ణయమని ఆయన వర్ణించారు.

ప్రభుత్వ నిర్ణయాన్ని ధైర్యంతో ఆమోదించక తప్పదని అహ్మదాబాద్ మిల్ యజమానుల సంఘం అధ్యక్షులు శ్రీ నవిశాల్ రామ్‌చోడ్‌జీ అన్నారు.

ఈ నిర్ణయంవల్ల కార్మికులు సంతృప్తి చెందుతారని అహ్మదాబాద్ జౌళి మిల్లుల కార్మిక సంఘం కార్యదర్శి శ్రీ వానవదా అన్నారు.

ఇది ఘనవిజయమని అఖిల భారత రేవు ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ కులకర్ణి అన్నారు.

తమిళనాడు కార్మిక మంత్రి

కేంద్రం నిర్ణయం పట్ల తమిళనాడు కార్మిక మంత్రి శ్రీ నటరాజన్ హర్షం వెలిబుచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి సూచనతో 8.33 శాతం కనీస బోనస్ ఇవ్వాలని తాను త్రైపాక్షిక చర్చలలో సూచించి వున్నానని ఆయన అన్నారు.

8.33 శాతం మించి ఇచ్చే బోనస్ ప్రావిడెంట్‌ఫండ్‌కు చేర్చాలన్న వరకు 'హఠాత్తుగా తప్పు' అని మార్క్సిస్టు నాయకులు శ్రీ ఎ. కె. గోపాలన్ అన్నారు.

మూసివేయడానికి సిద్ధంగావున్న కంపెనీలను బోనస్ హెచ్చింపు నిర్ణయం నుంచి మినహాయించినట్టయితే దాగుండేదని ఆంధ్ర వాణిజ్య మండలి అధ్యక్షులు శ్రీ వై. వెంకన్న చౌదరి సూచించారు.

కేరళ మంత్రివర్గంపై మార్క్సిస్టు ప్రతిపాదించగోరిన అవిశ్వాస తీర్మానాన్ని కేరళ కాంగ్రెసు బలపరచగలదని శ్రీ కె. ఎం. జార్జి ప్రకటించినట్టు కొట్టాయం వార్త.



హైదరాబాదులో భారత్ టెలివిజన్ కంపెనికి రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం

కడప జిల్లాలో ప్రమాద స్థాయికి చేరుకున్న దుర్భిక్ష స్థితి

ప్రభుత్వం అన్నివిధాలా సహాయం చేస్తుందని పరిషత్ సమావేశంలో శ్రీ బసిరెడ్డి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) కడప, సెప్టెంబర్ 19—

జిల్లాలో దుర్భిక్ష పరిస్థితి చాలా తీవ్రంగా వుందని, అందువల్ల ఏర్పడిన పరిస్థితి ప్రమాదకరంగా వుందని మీడియం ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ పి. బసిరెడ్డి నిన్న సాయంత్రం ఇక్కడ చెప్పారు.

కడపజిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ మంత్రి ఈ విషయం చెప్పారు. సమావేశానికి చైర్మన్ శ్రీ అర్. సూర్యనారాయణరెడ్డి అధ్యక్షత వహించారు.

లక్షలాది ప్రజలకు పనిలేక పోవడం వల్ల వేలాది ప్రజలు వలసపోతున్నారని మంచినీరు, ఆహారం కొరత పరిస్థితి ప్రమాదకర స్థాయికి చేరుకొని, ఒక సవాలుగా నిలబడిందని శ్రీ బసిరెడ్డి చెప్పారు.

గత వరుసగు సంవత్సరాలుగా దుర్భిక్ష పరిస్థితి కొనసాగడంవల్ల మెజారిటీ ప్రజలు తక్షణ సహాయం కోసం ఎదురు చూస్తున్నారని ఆయన చెప్పారు.

ప్రజలు తమ దైన్య స్థితిని, బాధను మరచిపోవాలని కోరారు. ఈ కష్టపరిస్థితిలో ఆర్థికంగా ఎంత వ్యయం అయినప్పటికీ, ప్రభుత్వం అన్నివిధాలా సహాయం చేస్తుందని అందరూ ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు.

ఈ కష్ట సమయంలో అనధికారులను పూర్తి విశ్వాసంలోకి తీసుకొని, వారి పూర్తి సహకారాన్ని, పనులను పొందవలసిందిని అధికారులకు శ్రీ బసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

అధికారులు, అనధికారులు కలసి కొత్త వ్యూహాన్ని తయారుచేయాలని, ప్రతి సహాయకకార్యక్రమం సమర్థవంతంగా అమలు జరిగేటట్టుచూడాలని ఆయన కోరారు. వాస్తవంగా దాదాపదేవారికి సహాయం అందేటట్టు చూడాలన్నారు.

జిల్లా కలెక్టర్ శ్రీ వి. చంద్రమౌళి మాట్లాడుతూ, 170 లక్షల రూపాయలు వ్యయంఅయే కరవు నివారణ కార్యక్రమాల అమలుకు ఉత్తర్వులిచ్చామనిచెప్పారు. ఆ కార్యక్రమాలను దుర్భిక్షానికి గురైన అన్ని ప్రాంతాలలో అమలుజరుపుతామని చెప్పారు.

తూర్పు ప్రాంత తాలూకాలైన రాజంపేట, రాయచోటి, సిద్దవటం, బద్వేలు తాలూకాలలో పరిస్థితి చాలా హృదయవిదారకంగా ఉందని కలెక్టర్ అంగీకరించారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ వై. ఈశ్వరరెడ్డి, శాసనసభ్యులు శ్రీయుతులు హబీబుల్లా, ఎస్. పి. నాగిరెడ్డి, వి. రత్నసభాపతి, టి. నరసింహారెడ్డి, రాజంపేట పంచాయతీ అధ్యక్షులు శ్రీ కె. మదన్‌రెడ్డి జిల్లాలోని ఆహార పరిస్థితిని గురించి విపరించి. బోర్ డిపోలు ఏర్పాటు చేసిన పద్ధతి బట్టి తమ ఆందోళన వ్యక్తం చేశారు. బోర్ డిపోలు ద్వారా మార్కెట్టులో అధికంగా ధరకు సంపాయించడానికి ఉపయోగపడుతున్నాయని వీటి విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వారు కోరారు. తహశీలుదారు, ఇతర దిగువస్థాయి రెవిన్యూ అధికారులు మామూళ్ళు వసూలు చేసుకొంటున్నారని వారు ఆరోపించారు.

రెవిన్యూ అధికారులు ఒక్కొక్క రెవిన్యూకి 10 రూపాయలు, చక్కెర బస్తాకు 10రూపాయలు చొప్పున లంచాలు తీసుకొంటున్నారని శాసనసభ్యుడు శ్రీ టి. నరసింహారెడ్డి ఆరోపించారు. వ్యాపారస్థులు కూడా తమకిచ్చిన కోటాలో 75 శాతాన్ని, వారు తెచ్చే ప్రాంతంలోనే అమ్మివేస్తున్నారని ఆయన అన్నారు.

జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీ సి. చంద్రశేఖరరెడ్డి వందన సమర్పణ చేశారు.

బియ్యం చిల్లర వర్తకుల వితరణ

కడప మునిసిపల్ మార్కెట్టులోని బియ్యం చిల్లర వ్యాపారస్థులు గత ఆదివారం ఉదయం 5000 మంది ప్రజలకు అన్నదానం చేశారు. తమ ప్రాంతాలలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితి ఏర్పడడంవల్ల వారంతా కడప పట్టణానికి వలస వచ్చారు.

రాయచోటి వద్ద అధికారులు, అనధికారులతో ఏర్పడిన సంస్థ గత ఆదివారంనాడు మూడువేల మందికి అన్నదానం చేసింది.

సురక్షితంగా వున్న తొమ్మిది మంది మత్స్యకార్మికులు

విశాఖపట్నంలో సౌదాళ అధికారుల వెల్లడి

విశాఖపట్నం, సెప్టెంబరు 19— ఇటీవల వచ్చిన తుపానులో కనిపించకుండాపోయిన శ్రీకాకుళం జిల్లాలోని దాదాపు కొత్తూరు, పడ్డిపాలెం గ్రామాలలోని పది మంది మత్స్య కార్మికులలోను ఒకరుమినహా అందరిని భారత నౌకాదళానికి చెందిన నౌక గత 12 వ తేదీన రక్షించినట్టు అధికార వర్గాలు ఇక్కడ తెలియజేశాయి.

420 కోట్ల డాలర్ల విదేశసహాయంబిల్లు

—అమెరికన్ కమిటీ ఆమోదం

వాషింగ్టన్, సెప్టెంబరు 19—

ప్రస్తుత సంవత్సరంలో మొత్తం విదేశ సహాయ కార్యక్రమాల నిమిత్తం 420 కోట్ల డాలర్లు మంజూరు చేయాలన్న ప్రతిపాదనను అమెరికా హౌస్ అప్రోప్రియేషన్స్ కమిటీ ఆమోదించింది.

అయితే ఈ మొత్తాన్ని సెనెట్ కొంత తగ్గించే అవకాశం వున్నదని తెలుస్తున్నది. గత సంవత్సరం ఈ కార్యక్రమాలకు ఆమోదించిన మొత్తం కంటె ఈమొత్తం సుమారు వంద కోట్ల డాలర్లు ఎక్కువ. అయితే, జూలై ఒకటి నుంచి ప్రారంభమైన సంవత్సరానికి ప్రభుత్వం కోరిన మొత్తం కంటె సుమారు వంద కోట్ల డాలర్లు తక్కువ.

ఈ బిల్లులో 120 కోట్ల డాలర్లు ఆర్థిక సహాయ కార్యక్రమాలకు, సుమారు రెండు వందల కోట్ల డాలర్లు సైనిక సహాయానికి, విదేశాలలో సైనిక పరికరాల అమ్మకానికి ఉద్దేశించినవి.

మిగిలిన వందకోట్ల డాలర్లలో శాంతి దళం. క్యూబా శరణార్థుల సహాయం బంగ్లాదేశ్, సోవియట్ శరణార్థుల సహాయం వంటి కార్యక్రమాలకు ఉద్దేశించినవి.

ఆర్థిక సహాయానికి సంబంధించి రెండు సంవత్సరాలకు గత ఏడాదే అనుమతి నిచ్చారు. అందువల్ల ఆ మొత్తంలోమార్పు వుండదు.

సైనిక సహాయానికి సంబంధించి అనుమతి కోరే ప్రతిపాదనను సెనెట్ సేనవి ప్రారంభంలో ఓడించింది. ప్రజా ప్రతినిధుల సభ తాను తెచ్చిన మార్పులతో అమోదించి, సెనెట్‌కు పంపింది. అయితే, సెనెట్ ఆమోదిస్తుందన్న హామీ లేదు.

దీనికి సంబంధించిన పరిష్కారం యుద్ధాన్ని అంతమొందించాలన్న సవరణను బట్టి వుంటుంది. ఈ సవరణను గత సంవత్సరం సహాయక బిల్లులో చేర్చారు.

ఈ సవరణను ఈ సారి కూడా బిల్లులో చేరిస్తే, మరొక పక్షం ద్వారా విధి నమకూర్చబడిన కార్యక్రమంలో ఇజ్రాయెల్‌కు అమ్మకం తప్ప ఇక సైనిక సహాయం వుండదు.

అప్పుడు సైనిక సహాయం నిధులను అప్రోప్రియేషన్స్ బిల్లు నుంచి తొలగిస్తారు.

సమితి సర్వసభ్య సమావేశానికి భారత ప్రతినిధివర్గం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19— దక్షిణరాజ్య సమితి 27వ సర్వసభ్యసమావేశంలో పాల్గొనే భారత ప్రతినిధివర్గంలో, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్, అయిదుగురు పార్లమెంటు సభ్యులు. ఒక పంజాబు శాసనసభ్యుడు. పశ్చిమ బెంగాల్ మంత్రి ఒకరు, నాగాల్యాండ్ ముఖ్యమంత్రి సభ్యులుగా వుంటారు.

విదేశ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ఈ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహిస్తారు.

ప్రతినిధివర్గంలో ఈ కింది వారు వున్నారు. శ్రీ స్వరణ్‌సింగ్ (నాయకుడు). శ్రీ కె. సి. పంత్ (శ్రీ స్వర్ణసింగ్ లేని సమయాలలో నాయకుడు), శ్రీ సమర్ సేన్ (దక్షిణరాజ్య సమితిలో శాశ్వత భారత ప్రతినిధి), శ్రీ హోరీషి సేమా (నాగాల్యాండ్ ముఖ్యమంత్రి). శ్రీ అబూ ఆసేర్ బరకతుల్లా ఖాన్ (పశ్చిమబెంగాల్ నీటిపారుదల శాఖ మంత్రి). శ్రీ టి ఎన్. కౌల్ (విదేశ వ్యవహారాల శాఖ కార్యదర్శి),డాక్టర్ నాగేంద్రసింగ్ (రాష్ట్రపతికార్యదర్శి).శ్రీయుతులు వి. పి. మురయా, సి. ఎం. స్టీఫెన్, ఎల్. ఆర్. లస్కర్, వి. బి. రాజు. ముల్కా గోవిందరెడ్డి (పార్లమెంటు సభ్యులు), శ్రీ యశ్‌పాల్ (పంజాబు), శ్రీమతి సావిత్రి నిగమ్ (ఎత్యేక సలహాదారు). డాక్టర్ పి. కె. బెనర్జీ (దీర్ఘకాలంలో భారత రాయబారి). శ్రీ ఎన్. కృష్ణన్. శ్రీ ఎన్. పి. జైన్. శ్రీ ఎస్. పి. జగోత్రా.

కోయంబత్తూర్, మదురై వ్యవసాయ కళాశాలల మూసివేత

విద్యార్థుల ఆందోళన ఫలితంగా

కోయంబత్తూరు, సెప్టెంబర్ 19 — విద్యార్థుల ఆందోళన ఫలితంగా కోయంబత్తూరు మదురైలలోని వ్యవసాయ కళాశాలను నిన్న నిరవధికంగా మూసివేశారు.

తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి. రంగస్వామి ఈ విషయాన్ని నిన్న ఇక్కడ ప్రకటించారు.

విద్యార్థులు తరగతులను బహిష్కరించడమే కాకుండా, గత 16 వ తేదీ నుంచి నిరశనదీక్ష వహిస్తున్న నలుగురు విద్యార్థులు, నిరాహారదీక్ష విరమించడానికి నిరాకరించారని ఆయన చెప్పారు. నిర్బంధిని కళాశాలలోకి రాకుండా మదురై విద్యార్థులు అడ్డగించారని. పరిస్థితి విషమిస్తున్న దృష్ట్యా కాలేజీలను. హాస్టళ్ళను ఆ రెండు చోట్ల మూసివేయమని ఉత్తరువు లిచ్చినట్టు ఆయన చెప్పారు.

అన్నామలైలోని వ్యవసాయ కళాశాలను ఇంతకుముందే మూసివేశారు. వచ్చే 20 వ తేదీన తెరుస్తారని భావిస్తున్నట్టు ఆయన చెప్పారు.

వెటర్నరీ, ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్సుతోబాటు వేతనాల స్కేళ్ళు వుండాలని విద్యార్థులు ఆగస్టు 23 వ తేదీనుంచి సమ్మె చేస్తున్నారు.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి

హైదరాబాద్, సెప్టెంబరు 19— ఉప ముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి సెప్టెంబరు 21 వ తేదీన ప్రొద్దుటూరు వెడతారు. అక్కడ పౌరసన్మానంలో పాల్గొంటారు. మరునాడు ఎనుగొనపల్లి సబ్ తాలూకాలో పర్యటిస్తారు.

సెప్టెంబరు 23 వ తేదీన ఎనుగొనపల్లి వద్ద మహబూబ్ టాకీస్‌కు శంకుస్థాపన చేస్తారు. అక్కడనుంచి గుత్తి బయలుదేరి వెడతారు. మరునాడు సమగ్రపంచనీటి సప్లయి పథకానికి శంకుస్థాపన చేసి. రాయదుర్గవద్ద పౌరసన్మానం పాల్గొంటారు. అక్కడనుంచి బళ్ళారి బయలుదేరివెడతారు. సెప్టెంబర్ 25 వ తేదీన గుదేకల్ వద్ద హైస్కూలుకు ప్రారంభోత్సవం చేస్తారు. అక్కడనుంచి కర్నూలు వెడతారు. కర్నూలులో జిల్లా పరిషత్ సమావేశంలోపాల్గొన్న తరువాత అదేరోజు సాయంత్రం హైదరాబాద్‌కు తిరిగివస్తారు.

'చైనా పాలనకు టిబెట్ ప్రజలు ఆమోదిస్తే....'

నాను కూడా అంగీకరిస్తానని దలైలామా ప్రకటన

న్యూయార్క్, సెప్టెంబర్ 19— టిబెట్‌లో చైనా పాలనను అక్కడి ప్రజలు ఇష్టపడితే దానిని ఆమోదించడానికి తాను సిద్ధంగా వున్నానని దలైలామా చెప్పారు.

1951 నుంచి ఇండియాలో అజ్ఞాతవాసంలో జీవిస్తున్న దలైలామా ప్రజల అభిప్రాయాలకు విరుద్ధమైన అభిప్రాయంలో జీవించడం తనకు ఇష్టంలేదని ఒక ఇంటర్వ్యూలో చెప్పారు.

"నేను ప్రజల ఆశయాలను మన్నిస్తాను" అని 37 సంవత్సరాల దలైలామా న్యూస్‌వీక్ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు.

"టిబెట్‌లో 60 లక్షలమంది ప్రజలు వుండగా, బయట 80 వేల మంది టిబెట్సు మాత్రమే వున్నారు. చైనా పాలనను టిబెట్ ప్రజలు అంగీకరిస్తే నేను అంగీకరిస్తాను" అని ఆయన అన్నారు.

ఉత్తరప్రదేశ్ వరదలలో తొమ్మిది మంది మరణం

లక్నో, సెప్టెంబర్ 19— ఫిలిబిట్ జిల్లాకు చెందిన పూరాణాపూర్ తహశీల్‌లోని తూర్పుబెంగాల్ శరణార్థుల శిబిరాలను వరదనీరు ముంచివేయడంతో ఏడుగురు వ్యక్తులు వరదనీటిలో కొట్టుకొనిపోయారు.

దీనితో కడచిన అయిదు రోజులలో ఉత్తరప్రదేశ్‌లో వరదలలో మరణించినవారి సంఖ్య తొమ్మిదికి పెరిగింది.

ఆ శిబిరాలలోని మిగిలినవారు నావలలో తప్పించుకొని బయటపడ్డారు. వరదలలో కొట్టుకొని పోయినవారి శవాలు దొరకలేదు.

కోలారు గనులవద్ద బాష్పవాయు ప్రయోగం

కోలారు, సెప్టెంబరు 19— ప్రసిద్ధ సినిమా నటులు శ్రీ ఎం. జి. రామచంద్రన్, నటీమణులు జయలలిత, రాజశ్రీలకు సన్మానం జరుగుతున్న సందర్భంలో దౌర్జన్యంగా లోపలికి ప్రవేశించడానికి యత్నించిన జనసమూహంపై పోలీసులు బాష్పవాయు ప్రయోగంచేశారు.

ఈ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో కొందరు పోలీసులకు, ప్రజలకు గాయాలు తగిలినవి.

తరువాత యాండర్‌సన్‌పేటలో కల్యాణ మండపం నిర్మించే నిమిత్తం ఒక నాటకాన్ని ప్రదర్శించాడు. సినిమా నటులకు షీల్డ్స్ సమర్పించారు.

రాశిఫలం

20-9-1972 బుధవారం

శ్రీ పరీధావి భాద్రపద శుద్ధ ద్వాదశి. బుధవారం ధనిష్ఠా నక్షత్రం. ఈరోజు మంచిరోజే. ఈరోజు వ్యాపారాలు, వ్యవహారాలు సాగించవచ్చు. కృషీకులు దుంప తూతులు నాటవచ్చు.

మేషం: ఇంతకుముందు చేసిన వృత్తి ప్రయత్నాలు ఈరోజు ఫలితానికి వస్తవి. ధనాదాయం బాగుంటుంది. సంఘంలో అధికారం, గౌరవం పొందుతారు. కుటుంబంలో సంతోష వాతావరణం ఏర్పడుతుంది. వ్యవహారానుకూలత.

వృషభం: ధన, గౌరవాలు పెరుగుతవి. మీ విరోధులు మీ మిత్రులతో చేరి మీకు చిక్కులు కలిగించడానికి ప్రయత్నిస్తారు. హుషారుగా ఉండండి. వ్యవహారాలలో చికాకుగా వుంటుంది.

మిథునం ధన సౌఖ్యాలు సమృద్ధిగా వుంటవి. ఇదంతా పై హంగులో, మనస్సులో ప్రశాంతత వుండదు. కూడా చేరే మనుష్యులు 'అనవసరమైన చికాకులు కలిగిస్తూ వుంటారు. వృత్తి ఉద్యోగాలలో హుషారుగా వుండాలి.

కర్కాటకం: స్వంత బంధువులు మీపట్ల అనుకూలంగా వుండరు. ఏవిధమైన పనులు పైన పెట్టుకున్నా స్వశక్తితో. ఏకాకిగా ముందుకు సాగారి. ఈరోజు డబ్బు చిక్కులు వెంటాడుతవి.

సింహం: కుటుంబంలో ఈ రోజు ప్రశాంతత ఉండదు. మీరు ఏమి చేసినా దానిని అందరు ఆక్షేపిస్తూ ఉంటారు. తంటాను తప్పించుకోవడానికి వీలుకనబడదు. వృత్తిలో గౌరవం సంపాదించుకొంటారు.

కన్య: ఈ రోజు మీ ధనాదాయం అంత సంతృప్తికరంగా ఉండకపోవచ్చు. వృత్తి నడవడంలో మీరు లోపం చేయరు. కుటుంబంలో ఖర్చులు బాగా పెరుగుతవి. వ్యవహారాలు ఆందోళన కలిగిస్తవి.

తుల: ధనాదాయం పెరుగుతుంది. దానికి తగినట్టు ఖర్చులున్ను పెరుగుతవి. లౌకిక కార్యకలాపాలలో పెద్ద హోదాలలోనివారు మీకు సాయంగా వుంటారు. వృత్తిరీత్యా ప్రత్యుత్తరాలలో బాగ జాగ్రత్తగా వుండాలి.

వృశ్చికం: చాల ప్రోత్సాహకరమయిన రోజు. ఆశ పోయిన తీర్థ

"మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి పదవిలో మార్పు జరగదు"

నాయకత్వాన్ని తాను స్వీకరిస్తున్నటు వచ్చిన వార్త నిజంకాదని శ్రీ ఎస్. డి. శర్మ ప్రకటన

పార్టీలో విభేదాలు లేవని శ్రీ పి. సి. సేథి వివరణ

భూపాల్, సెప్టెంబర్ 18 —

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా శ్రీ పి. సి. సేథి స్థానంలో తాను ఎన్నిక కావచ్చు నన్న వార్తలకు ఆధారం లేదని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శంకర్‌దయాళ్ శర్మ వివరించారు.

పార్టీ వారితో, పత్రికలవారితోసహా ప్రజలతో నేని 'దురుసు'గా వ్యవహరిస్తూ వుండవచ్చు కాని. అయన ఉత్సాహంగల వ్యక్తి అని ప్రస్తుతం అయన నాయకత్వాన్ని మార్చే ఉద్దేశం అధిష్ఠాన వర్గానికి లేదని శ్రీ శర్మ నే డిక్కడ విలేకరులతో అన్నారు.

కాంగ్రెసు అధ్యక్షునిగా వున్నంతకాలం ముఖ్యమంత్రి పదవి గురించి ఆలోచించే వ్యవధి తనకు వుండదని అయన అన్నారు.

తనకు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ డి.పి. మిశ్రాకు మధ్య గల విభేదాలను గురించి విలేకరులు ప్రశ్నించగా, మరా తగాదాలను పిన్నమరిందవలసిందని కాంగ్రెస్ అధ్యక్షులు సూచించారు.

శ్రీ మిశ్రా శక్తియుక్తులను, శ్రీ సేథి ఉత్సాహాన్ని పార్టీ వినియోగించుకొనాలని అయన అన్నారు.

"పార్టీలో విభేదాలు లేవు"

మాజీ ముఖ్యమంత్రులు శ్రీ డి.పి.మిశ్రా, శ్రీ ఎస్. సి. శుక్లా కాంగ్రెసు సభ్యత్వాలపై వివాదం వున్నట్టు వచ్చిన వార్తల గురించి తనకు తెలియదని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేథి చెప్పారు. ఏమైనా వుంటే పి. సి. సి., ఎ. ఐ. సి. సి. లు చూస్తాయని అయన అన్నారు.

పెద్ద ఎత్తున దొంగ సభ్యత్వం చేర్చిన సందర్భాలున్నాయా అని ప్రశ్నించగా, కొన్ని సందర్భాలు వుండవచ్చునని. ఆ విషయం పి.సి.సి., ఎ.ఐ.సి.సి.పరిశీలకులు చూస్తారని అయన అన్నారు.

పార్టీలో విభేదాలు పెరుగుతున్నాయని, అంతఃకలహాలు ప్రబలుతున్నాయన్న వార్తలను అయన దృష్టికి తీసుకురాగా, ఈ వార్తలలో నిజం లేదని. శ్రీ మిశ్రాలో తన సంబంధాలు సుహృద్భావపూర్వకంగా వున్నాయని అయన చెప్పారు.

డాక్టరు శర్మను ఈ సారి ముఖ్యమంత్రిగా చేయడానికి ప్రయత్నించే మరొక వర్గం వున్నదన్న వార్తని అయన ఖండించారు.

'కమ్యూనిస్టులతో సంబంధాలు మెరుగు పరచుకోవాలి'

బీహార్ ముఖ్యమంత్రికి కాంగ్రెసు అధిష్ఠానవర్గం సలహా

పాట్నా, సెప్టెంబర్ 19— బీహార్‌లో కమ్యూనిస్టు పార్టీతో సంబంధాలనుమెరుగు పరచుకోవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ కేదార్ పాండేకు కాంగ్రెసు అధిష్ఠానవర్గం సలహా నిచ్చినట్టు తెలుస్తున్నది.

శ్రీ పాండే నిన్న ఢిల్లీ నుంచి ఇక్కడికి తిరిగిరాగానే విలేకరులతో మాట్లాడుతూ, తాను సి.పి.ఐ. నాయకులతో చర్చలు జరపగలనని తెలియజేశారు.

బీహార్‌లో ఇటీవల జరిగిన విద్యార్థి ఆందోళన ఉద్యమాన్ని కమ్యూనిస్టులే రెచ్చగొట్టినట్టు అయన లోగడ ఆరోపించారు.

తాను ఇంతకుముందు కూడా కమ్యూనిస్టు నాయకులతో చర్చలు జరుపుతూవుండేవాడ్నే అని. ఇంతవరకు ఎట్టి పొరపొచ్చములు ఏర్పడలేదని అయన అన్నారు.

పాత కాంగ్రెసుతో, జనసంఘంతో తాను మంతనాలు జరుపుతున్నట్టుగా చేసిన ఆరోపణ నిరాధారమైనదని అయన ఖండించారు. జాతీయ స్థాయిలోగల ఐక్యతకు భిన్నంగా బీహార్ ఏవిధంగా వ్యవహరించగలదని అయన ప్రశ్నించారు.

విద్యార్థి ఆందోళన సమయంలో తాను కమ్యూనిస్టులను నిందించిన మాట నిజమేనని. అయితే ఒక ప్రత్యేకమైన సమస్యపైన అన్నదమ్ముల మధ్య విభేదాలు కలగడం వంటిదేనని అయన అన్నారు.

నటరాజ స్పిన్నింగ్ మిల్స్ యాజమాన్యం

ప్రభుత్వం స్వాధీనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 19— కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని అనుసరించి, అదిలాబాద్ జిల్లా నిర్మల్ వద్ద ఉన్న నటరాజ స్పిన్నింగ్, వీవింగ్ మిల్స్ యాజమాన్యాన్ని జాతీయ పరిశ్రమల జాతీయ సంస్థ స్వాధీనం చేసుకొన్నది.

కేంద్ర ప్రభుత్వపు ఉత్తరువు నిన్న అసాధారణ గెజెట్‌లో ప్రకటించారు.

"అంధులకు తగిన విద్యా సౌకర్యాలు కల్పించాలి"

రాష్ట్రపతికి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 19— అంధుల జాతీయ సేవా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ తమ్మారెడ్డి కృష్ణమూర్తి నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం మొన్న ఇక్కడ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కలుసుకొని, రాష్ట్రి. కేంద్ర ప్రభుత్వాలు అంధులకు తగిన విద్యా సౌకర్యాలు కల్పించేటట్టు చూడవలసిందని ఒక విజ్ఞప్తి పత్రం సమర్పించింది.

"సప్లాలతో నడుస్తున్న సంస్థలకు పెద్ద దెబ్బ

కనీస బోనసు విషయంలో ప్రభుత్వ నిర్ణయంపై శ్రీ లహోటీ వ్యాఖ్య

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, సెప్టెంబర్ 19 — ఆర్థిక సంబంధమైన పరిశీలనను కేంద్ర ప్రభుత్వం ద్వితీయ ప్రాధాన్యతను ఇస్తున్నట్టు. కనీస బోనసును 8.33 శాతానికి పెంచడంలో స్పష్టమవుతున్నదని ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, వాణిజ్య మండలుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ రమేష్ చంద్రలహోటీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రభుత్వం ప్రకటించిన బోనసుసూత్రం ఇప్పటికే సప్లాలలో నెట్టుకొని వస్తున్న సంస్థలపై దీర్ఘ ప్రభావాన్ని పడ్డుతున్నదని అయన వ్యాఖ్యానించారు.

సుచేత్‌ఘర్‌వద్ద కమాండర్ల చర్చలు

బుధవారం తిరిగి సమావేశానికి నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18—భారత, పాకిస్తాన్ సైనికాధికారుల మధ్య అయిదవ దఫా చర్చలు జమ్మూ జిల్లా సుచేతఘర్ వద్ద, అక్రాయ్ పోస్టువద్ద నేడు ప్రారంభమైనాయి.

ఇంతకుపూర్వం జరిగిన వాహా చర్చల వలితంపై సీనియర్ కమాండర్లు సమీక్షించారు.

లెఫ్టినెంట్ జనరల్ తిగర్, పాక్ సైనికాధికారి లెఫ్టినెంట్ జనరల్ అబ్దుల్ హమీద్‌ఖాన్‌ల మధ్య నేడు నాల్గు గంటల పాటు సంప్రతింపులు జరిగినట్టు మాత్రమే రక్షణ మంత్రిత్వ శాఖ విడుదలచేసిన ప్రకటనలోవుంది.

అయితే చర్చల వివరాలు ఆ ప్రకటనలో వివరించలేదు.

తిరిగి బుధవారంనాడు కమాండర్ల సమావేశం జరుగుతుందని. అయితే రెండు దేశాల సర్వే బృందాలు తమ సర్వే ఫలితాలను తెలియజేసిన అనంతరమే సమావేశం జరుగుతుందని ప్రకటించారు.

అధిక ధరలకు వ్యతిరేకంగా సత్యాగ్రహం

అక్టోబరు మొదటివారంలో ప్రారంభించాలని హైదరాబాద్ నగరకమ్యూనిస్టుపార్టీ నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 18— అధిక ధరలకు వ్యతిరేకంగా అక్టోబర్ నెల మొదటి వారంలో సత్యాగ్రహం ప్రారంభించాలని కమ్యూనిస్టుపార్టీ హైదరాబాద్ నగర కౌన్సిల్ నిర్ణయించింది.

జంట నగరాలలో బస్సు రేట్లను పెంచడాన్ని ఒక తీర్మానంలో అ కౌన్సిల్ ఖండించింది.

ప్రభుత్వ సంస్థలలోని కార్మికులతోసహా కార్మికుల కందరికీ 8.33 శాతం కనీస బోనస్ చెల్లించాలని ఆర్డినెన్స్ జారీ చేయవలసిందని మరి ఒక తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరారు.

మంత్రి శ్రీమతి జయప్రద ఆరోగ్యం

మద్రాసు, సెప్టెంబరు 18— ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీమతి జయప్రద ఆరోగ్యం నేడు మెరుగుపడింది.

నేటి సాయంత్రం తాను గూడూరు బయలుదేరి వెడుతున్నట్టు శ్రీమతి జయప్రద పి. టి. ఐ. విలేకరికి తెలియజేశారు.

అన్ని సంస్థలకు కనీస బోనస్ 8.33 శాతం

కేంద్ర కార్మికశాఖ మంత్రి ఖాడిల్కర్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18—

లాభనష్టాలతో నిమిత్తం లేకుండా ప్రభుత్వ, ప్రయివేట్ రంగంలోని అన్ని పారిశ్రామిక సంస్థలకు 8.33 శాతం బోనస్ వర్తిస్తుందని కేంద్ర కార్మికశాఖ మంత్రి శ్రీ ఖాడిల్కర్ చెప్పారు.

[ఈ ప్రకటనను నిన్ననే స్పష్టంగా అందించాం. మిగతా వివరాలు ఇప్పుడు అందిస్తున్నాం. —ఎడిటర్]

మూసివేయడానికి సిద్ధంగావున్న లాభహీనమైన పరిశ్రమలు బోనసు చట్టంలోని 36 వ సెక్షన్‌క్రింద రాష్ట్ర ప్రభుత్వాలకు మినహాయింపునుకోరుతూ విజ్ఞప్తి చేసుకొనవచ్చునని మంత్రి శ్రీ ఖాడిల్కర్ అన్నారు.

అట్టి పరిశ్రమలు చేసుకొన్న అభ్యర్థనలపై నిర్ణయాలు గైకొనడానికి కేంద్ర ప్రభుత్వం మార్గదర్శిక సూత్రాలను నిర్ణయించగలదని అన్నారు.

బోనసులో కొంతభాగాన్ని ప్రావిడెంట్ ఫండ్‌లో జమచేయడంపై గైకొన్ననిర్ణయం విషయంలో అభిజ్ఞవర్గాలు ఇలా పేర్కొన్నాయి.

1970-71 లో ఏదైనా ఒక కంపెనీ 15 శాతం బోనసు చెల్లించి 1971-72 లో 20 శాతం ఇవ్వవలసివస్తే ఆ తేడాను ప్రావిడెంట్ ఫండ్‌లో కలపాలి.

ఏ కంపెనీలోనైనా ఏడుశాతం బోనసు ఇస్తే, ఇప్పుడు 8.33 శాతం ఇవ్వవలసిరాగా తేడాను మాత్రం ప్రావిడెంటు ఫండ్‌లో జమ చేయాలి.

కార్మిక మంత్రిత్వ శాఖ సమాచారం ప్రకారం కనీస బోనసు పెంచాలన్న అభిప్రాయం లోలుత శ్రీ సంజీవయ్యకు కలిగింది.

అఖిల భారత కార్మిక మహాసభలో శ్రీ ఖాడిల్కర్ ఈ ప్రతిపాదనపై గట్టిగా కృషిచేశారు. ఈ సమస్యను పరిశీలించడానికి కమిటీని నెలకొల్పాలన్న ప్రతిపాదనను కూడా పరిశ్రమల యజమానులు ఆంగీకరించేటట్టు కూడా కృషిచేశారు.

ఈ కమిటీలో మూడు పెద్ద ట్రేడ్ యూనియన్స్‌కు ప్రతినిధ్యం వుంది. తుదకు ప్రభుత్వరంగం పరిశ్రమల ప్రతినిధి కూడా 8.33 శాతం బోనసు చెల్లించాలన్న ప్రతిపాదనను వ్యతిరేకించలేదు. అయితే నాలు శాతంపైన గల లబ్దనవు మొత్తాన్ని ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్‌లో జమ చేయాలని కోరారు.

అయితే, యజమానుల తరపున ప్రాతినిధ్యం వహించిన శ్రీ బి. కె. మదన్ లాభసాటిగా నడిచే కంపెనీలు మాత్రం 8.33 శాతం చెల్లించాలని.

మిగిలినవి అయిదు శాతం ఇవ్వాలని సూచించారు.

నేటి మంత్రివర్గ సమావేశంలో 8.33 శాతం బోనసును పూర్తిగా నగదు రూపంలోనే చెల్లించాలన్న కార్మిక మంత్రి వాదనను ప్రధాని ఇందిర గట్టిగా సమర్థించినట్టు తెలుస్తున్నది.

కార్మిక నాయకుల హర్షం

బొంబాయి, సెప్టెంబర్ 18— బోనసు విషయంలో ప్రభుత్వం గైకొన్న నిర్ణయం కార్మికుల సమంజసమైన పోరాటానికి పన విజయమని ఇక్కడి కార్మిక నాయకులు కొనియాడారు.

అయితే, ప్రభుత్వం పత్తిదులకుగురై ఈ నిర్ణయం గైకొన్నదని యజమానుల ప్రతినిధులు విమర్శించారు.

అఖిలభారత యజమానుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ నావల్‌టాటా ఇలా అన్నారు.

"పరిణామాలను ఎదుర్కొనడంలో ప్రభుత్వానికి జయంకలగాలని కోరుకున్నాను.

శ్రీ ఎస్. ఎస్. భట్ వ్యాఖ్య

మద్రాసు, సెప్టెంబర్ 18— బోనసు సమస్యపై కేంద్ర మంత్రివర్గం గైకొన్న నిర్ణయం చాలా చిక్కులు కలిగిస్తుందని. రైల్వేలులాంటి ప్రభుత్వ సంస్థలపైన కూడా దుష్ఫలితాలు తీసుకొని వస్తాయని బోనసు సమీక్షాసంఘం సభ్యుడు శ్రీ ఎస్. ఎస్ భట్ నేడు వ్యాఖ్యానించారు.

వివేచకులనే ఈ విషయంపై పీపులంగా తన అభిప్రాయాలు తెలియజేసినట్టు అయన పేర్కొన్నాడు.

అన్ని వర్గాల హర్షం

కేంద్ర మంత్రివర్గం గైకొన్న నిర్ణయంపై మొత్తంమీద దేశ వ్యాపితంగా పలుపురు హర్షం ప్రకటించారు. ఎ. ఐ. టి. యు. సి. అఖిల భారత జాతీయ కార్మిక కాంగ్రెసు, హెచ్.ఎం.ఎస్ జాతీయ కార్మిక సంస్థ హర్షం ప్రకటించగా, నగదును సప్లిమెంట్ రూపంలో చెల్లించడంగాని, ప్రావిడెంట్ ఫండ్‌లో జమచేయడానికిగాని అఖిల భారత కార్మిక సంఘాల కేంద్ర సంస్థ వ్యతిరేకించింది.

ఇరవై మందికంటె తక్కువ మంది పని చేసే సంస్థలు, రైల్వే సిబ్బందిని, రక్షణ సిబ్బందిని, తంతి-తపాలా శాఖ ఉద్యోగులను బోనసు చట్టంనుంచి మినహాయించినందుకు కార్మిక సంఘాలు ఆక్షేపణలు తెలియజేసినాయి.

కేరళ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించడానికి హక్కిస్టి నోటీసు ఇవ్వడాన్నిబట్టి రాబోవు అసెంబ్లీ సమావేశంలో కొన్ని సమస్యలను లేవనెత్తనికి వారు ప్రయత్నిస్తున్నట్లు అర్థమౌతున్నదని హోం మంత్రి శ్రీ కె. కరుణాకరన్ వ్యాఖ్యానించారు.

ప్రభుత్వ సంస్థకు సరఫరాచేసే పాలధర

తగ్గించకుండా చూడడానికి ప్రయత్నించగలనని మంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 19—ప్రభుత్వం పాల సంస్థకు పాలు సరఫరా చేసేవారికి ఏప్రిల్, సెప్టెంబరు మాసాల నడుమ లీటరు ఒక్కంటికి అదనంగా చెల్లించే పది పైసలు అక్టోబరు మాసం నుంచి తగ్గించకుండా చూసేందుకు ప్రయత్నింపగలనని గుంటూరు జిల్లా ప్రతినిధివర్గం ఒకదానికి వ్యవసాయశాఖ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం చెప్పారు.

గుంటూరు జిల్లాకు చెందిన అనేక మంది పాల ఉత్పత్తిదారుల సంతకాలతో ఆ జిల్లా శాసన సభ్యులు శ్రీ ఎల్లపాటి వెంకటరావు, శ్రీ బి. గోపాలరెడ్డి, శ్రీమతి దొడ్డపనేని ఇందిర, జిల్లా గ్రంథాలయ సంఘం అధ్యక్షుడు శ్రీ ఉమామహేశ్వరరావు ఒక విజ్ఞప్తి పన పత్రాన్ని మంత్రికి, అధికారులకు సమర్పించారు.

ఈ సంవత్సరం వర్షాభావంవల్ల పశుగ్రాసం దొరకడం చాలా కష్టంగా వున్నదని, అసాధారణ పరిస్థితిలో రైతులు పాడిపశువుల గ్రాసానికి ఎంతో బడ్జెట్‌పెట్టవలసి వస్తున్నదనివారు ఈ మెమొరాండంలో పేర్కొన్నారు.

వేసవికాలంలో పాలధర హెచ్చించి, శీతాకాలంలో తగ్గించడం ప్రతి సంవత్సరం అనవాయితీగావస్తున్న ఈఏడు తగ్గించకూడదని వారు కోరారు.

దక్షిణ రైల్వేలో 50 శాతం సిబ్బంది పనికి హాజరు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 — దక్షిణ రైల్వేకు చెందిన 50 శాతం ఉద్యోగులు మొన్నటిలోగా తిరిగి పనులకుహాజరయ్యారు.

మొత్తం 6,712 మంది ఉద్యోగులలో నిన్న 3,234 మంది గైరుహాజరు అయినట్టు రైల్వేబోర్డు అధికారులు పేర్కొన్నారు.

దక్షిణ రైల్వే మొన్న 35 మెయిల్ బండ్లను, 28 ఎక్స్‌ప్రెస్ రైలుబండ్లను, 142 పాసింజరు రైళ్ళను నడిపింది.

రెండున్నర లక్షల ఏళ్ళనాటి తాబేలు అస్థిపంజరం

కయిరో, సెప్టెంబర్ 19— రెండున్నర లక్షల సంవత్సరాలనాటి తాబేలు అస్థిపంజరాన్ని ఈజిప్టు పురావస్తు పరిశోధకులు గిజా పిరమిడ్స్ సమీపంలో కనుగొన్నారని డి. పి. ఎ. వార్తాసంస్థ చెల్లడించింది.

ఈ పరిశోధనవల్ల రెండున్నర లక్షల సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో ప్రాణులున్నట్టు రుజువవుతున్నదని బృందం నాయకుడు అన్నారు.

తాబేలు అస్థిపంజరంతో పాటు కళాకృతి పొందిన వివిధ రకాల జంతువుల 30 అస్థిపంజరాలు లభించినవని అయన అన్నారు.

బీహార్ టీచర్ల ఆందోళనలో రెండవ ఘట్టం

నిరవధికంగా సమ్మె ప్రారంభం

పాట్నా, సెప్టెంబరు 19— బీహార్‌లో ప్రభుత్వేతర సెకండరీ పాఠశాలల టీచర్లు నేడు నిరవధికంగా సమ్మె ప్రారంభించారు. వీరు పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసికొనాలని కోరుతూ జరుపుతున్న ఆందోళన నోద్యమంలో ఇది రెండవ ఘట్టం.

మొదటి దశ కార్యక్రమంగా పాట్నాలోని సెక్రటేరియట్ వద్ద ప్రారంభించిన ధరణ కూడా కొనసాగుతుంది.

బీహారులో 2,000 పైగా గల ప్రయివేట్ సెకండరీ పాఠశాలలలో పనిచేస్తున్న మొత్తం 27 వేల మంది ఉపాధ్యాయులలో నాలుగువేల మంది ఇదివరకే సత్యాగ్రహంలో పాల్గొని జెయిళ్ళకు వెళ్ళారు.

ధరల సమస్యపై 28 న ఊరేగింపు

హైదరాబాద్‌లోని వివిధ కార్మిక సంఘాల నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 19—"పెరుగుతున్న ధరలు" అన్న విషయం చర్చించడానికి నగరంలోవున్న వివిధ కార్మికసంఘాల ప్రతినిధుల సమావేశం నిన్న ఇక్కడ జరిగింది.

శ్రీ ఇ. లొహో సభకు అధ్యక్షత వహించారు.

వస్త్రపుమిల్లులు, దర్కార్, బొగ్గు, బొవర కర్మాగారాలను జాతీయం చేయాలని, నిత్యావసర వస్తువులను చౌకధర దుకాణముల ద్వారా అమ్మించాలని కోరుతూ, ఈ నెల 28 వ తేదీన ఊరేగింపు నిర్వహించాలని నిశ్చయించారు.

అన్ని కార్మిక సంఘాలపాల్గొనే ఈఊరేగింపు సుల్తాన్ బజార్ నుంచి ప్రారంభమౌతుంది.

జంట నగరాలలో బస్సు రేట్ల పెంపుదల

ప్రయాణికులచే తీవ్ర అసంతృప్తి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 19—

జంట నగరాలలో నేటినుంచి బస్సు చార్జీలు పెంచడం పట్ల ప్రయాణికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు.

బస్సు చార్జీలు పెంచుతున్నట్టు రోడ్డు రవాణా సంస్థవారు. రెండు స్థానిక ఇంగ్లీషు పత్రికలలో అడ్వర్‌టైజుమెంటుగా ప్రకటించడం మినహా, ప్రజలందరికి తెలిసే విధంగా ప్రచారం చేయలేదు. అనే పత్రికలు,మొన్న చిన్న చిన్న అక్షరాలశీర్షికలతో చార్జీలు పెంచుతున్నట్టు వార్త ప్రచురించడం జరిగింది.

ఈరోజు ఉదయం బస్సులో ప్రయాణం చేస్తున్న ప్రయాణికులకు టికెట్టుకు అయిదు పైసలు పెంచినట్టు కండక్టర్ చెబితేగాని తెలియలేదు.

డబ్బులు వసూలుచేయడంలో కండక్టర్లకు, ప్రయాణీకులకు మధ్య అక్కడక్కడి తగాదాలు వచ్చిన సంఘటనలుకూడా ఉన్నాయి.

ఈ ఘర్షణవల్ల బస్సులు గమ్యస్థానానికి ఆలస్యంగా చేరుతున్నాయి.

బోలారంలో గతరాత్రి 11 గంటలకు ప్రయాణంచేసిన ఒక ప్రయాణికుడు 12 గంటల తరువాత తిరుగు ప్రయాణం అదే బస్సులో అయిదు పైసలు ఎక్కువ చెల్లించవలసి వచ్చింది. గింద క్రితమే ప్రయాణించాడు. అప్పటికి. ఇప్పటికి అయిదు పైసలు అధికంగా వసూలుచేస్తున్నారేమని కండక్టర్‌తో ఘర్షణ పడ్డాడు. ఈ రాత్రి 12 గంటలనుంచి రేట్లు పెరిగినట్టు కండక్టర్ సముదాయించవలసి వచ్చింది.

బస్సు స్టాప్‌లు లేని బడిపిల్లలు, కనీస చార్జి నగం టికెట్టుగా 15 పైసలు తీసికొనడంతో, తిరిగి ఇంటికి పోయేప్పుడు డబ్బులు తక్కువపడతాయనే దిగులుపడడం కనిపించింది.

బస్సులలో మాత్రం చార్జీలు పెంచుతున్నట్టు. చిన్న కరపత్రాలు అంటించి వేసి ఉండడం ఈ ఉదయమే కనిపించింది. గత రాత్రివరకు బస్సులలో కరపత్రాలు అంటించలేదు.

రెండునెలల క్రితం గ్రామీణ ప్రాంతాలలో బస్సు చార్జీలు పెంచుతున్నప్పుడు బస్సు చార్జీలు పెంచుతున్నట్టు రోడ్డు రవాణా సంస్థవారు. స్థానిక పత్రికలలో ప్రకటించడం మినహా, ప్రజలందరికి తెలిసే విధంగా ప్రచారం చేయలేదు.

రుసుము పెంచడంవల్ల సైన్సు,డిగ్రీలో చేరే విద్యార్థి ప్రవేశపరీక్షకయాన 249 రూపాయలు చెల్లించవలసివస్తున్నదని అయన అన్నారు.

విద్యార్థులు కలసికట్టుగాపుండి, అధిక రుసుములను వసూలుచేయడం అరికట్టాలని అయన విజ్ఞప్తి చేశారు.

పైసు విద్యార్థుల ఫీజు పెంపుదల

విద్యార్థి సమాఖ్య నాయకుని ఆక్షేపణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 19— నగరంలోని సర్దార్‌పటేల్ కళాశాలలో ప్రొత్తగాచేరే పైసు విద్యార్థులకు ఈ సంవత్సరంనుంచి బోధన రుసుము 60 నుంచి 120 రూపాయలకు పెంచడంవల్ల, భారత విద్యార్థిసమాఖ్య ప్రాంతీయ సంఘం సభ్యుడు శ్రీ డి.జి. సరసింహారావు తీవ్రంగా ఆక్షేపిస్తూ నేడొక ప్రకటన చేశారు.

రుసుము పెంచడంవల్ల పైసు,డిగ్రీలో చేరే విద్యార్థి ప్రవేశపరీక్షకయాన 249 రూపాయలు చెల్లించవలసివస్తున్నదని అయన అన్నారు.

విద్యార్థులు కలసికట్టుగాపుండి, అధిక రుసుములను వసూలుచేయడం అరికట్టాలని అయన విజ్ఞప్తి చేశారు.

పరిశ్రమల నిర్వహణలో ఆటంకాల తొలగింపు

అధికోత్పత్తి సాధన కృషిలో రాష్ట్రాలు సహకరించాలని శ్రీ సి. సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి

రాష్ట్ర పరిశ్రమల మంత్రుల సమావేశం ప్రారంభం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19—

పరిశ్రమలలో ఉత్పత్తి శక్తిని పూర్తిగా వినియోగించి, అధికోత్పత్తి సాధించడానికి ప్రస్తుతం వున్న ఆటంకాలను తొలగించడంలో రాష్ట్రాలు సహకరించాలని పారిశ్రామికాభివృద్ధి శాఖ స్టేట్ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు విజ్ఞప్తి చేశారు.

ఇక్కడ రాష్ట్ర పరిశ్రమల మంత్రుల సమావేశాలను ప్రారంభిస్తూ, పారిశ్రామికోత్పత్తుల హెచ్చింపు కృషిలో నిమ్న ఉత్పత్తి కారణ, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, అసంతృప్తికరమైన పారిశ్రామిక సంబంధాలు అవరోధాలుగా వున్నాయని అయన అన్నారు. ఈ అంశాలలో ముఖ్యమైన బాధ్యత రాష్ట్రాలదేనని అయన విమర్శించారు.

రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలుల కృషిని హెచ్చించాలని అయన సూచించారు.

మిడతపనుపుల కొరత, రవాణాలో అవాంతరాలు, పెట్రోలు అనుమతి పత్రాల అమలులో అవకతవకలు మరికొన్ని ఆటంకాలని అయన అన్నారు.

ఉత్పత్తి కర్మికి తగ్గట్టు ఉత్పత్తి జరగకపోవడానికి కారణం పైప్లైనింగ్ విధానాలలో లోపం కాదని, ఈ ఆటంకాలు లేకపోతే మిగతవరాదు.

అన్ని రంగాలలోను ముఖ్యంగా ఉక్కు, ఎరువులు,దాన్ ఫ్యాక్టరీలలో, యంత్రాలకు సంబంధించిన రంగాలలో అధికోత్పత్తి అవసరం కనుక ఈ అడ్డంకులను తొలగించాలని అయన చెప్పారు. ఉపాధి సౌకర్యాలను అవకాశంవున్న రంగాలలో ఈ కృషి జరగాలని అయన అన్నారు. వెనుకబడిన ప్రాంతాలలో ఎక్కువ పెట్టుబడి పెట్టాలని అయన సూచించారు.

అయితే ప్రణాళికలో పరిమిత చక్కని పారిశ్రామిక ప్రగతికి ఆటంకాల తొలగింపు మంచు అవసరమని అయన అన్నారు. పారిశ్రామికోత్పత్తి చట్టపు ప్రణాళిక లక్ష్యానికంటె మిక్కిలి తక్కువగా వున్నదని అయన అన్నారు.

పెద్ద వ్యాపారసంస్థల ఆర్థిక పనులను హెచ్చించే కృషికి, ఆర్థిక గుత్తాధిపత్యం నిరోధించే చర్యలకు ప్రాధ్యం, ప్రాధాన్యం నిర్వహించవచ్చునని. అయితే. లక్ష్యాల సాధనను జరిగే కృషిలో వెనుకంజ పనికి రాదని మంత్రి పేర్కొన్నారు.

నిరుద్యోగులైన ఇంజనీర్లకు సంబంధించిన పథకం ప్రగతిని గురించి వివరిస్తూ, ఈ పథకాన్ని దుర్వినియోగం చేయరాదని రాష్ట్ర మంత్రులను హెచ్చరించారు. ప్రజల నిత్యావసర వస్తువుల విషయంలో ఉత్పత్తి అధికంగా వుండి, ధరలు తక్కువగా వుండాలని అయన సూచించారు.

ఆంధ్రజ్యోతి సెప్టెంబర్ 20, బుధవారం 3 వ పేజి

నెల్లూరు జిల్లాలో దుర్భిక్షం నివారణకు చర్యలు

పెక్కు ఇరిగేషన్ స్కీములకు, జీడి మామిడితోటల పెంపకానికి ప్రాధాన్యం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) నెల్లూరు, సెప్టెంబర్ 19—

నెల్లూరు జిల్లాలో దుర్భిక్ష నివారణకు తలపెట్టిన కార్యక్రమంలో పెద్ద ఇరిగేషన్ పథకాలకు, సాముదాయకపు, నేద్యపు బావులకు, కోస్తా ప్రాంతంలో జీడిమామిడి తోటల పెంపకానికి అధిక ప్రాధాన్యమిచ్చినట్టు తెలియవచ్చింది.

జిల్లాలో తలపెట్టిన బావుల నిర్మాణానికి పది లక్షల రూపాయలను, దుర్భిక్ష నివారణ చర్యలకు పది లక్షల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసింది.

సర్పంచులతో, ఎం.ఎల్.ఏ.లతో, పంచాయతీ సమితుల సభ్యులతో సంప్రతింపులు జరిపిన తర్వాత పంచాయతీ సమితులు ద్వారా స్థానికమనిచారణకార్యక్రమాలను రూపొందించాయి. ఈ ద్వారా స్థానిక ప్రజాళికల ప్రాతిపదికపై జిల్లాలోని 14 తాలూకాలలో పాత బావులను లోతు చేయడానికి, కొంత వరకు నిర్మించిన బావులను పూర్తిచేయడానికి, కొత్త బావులను నిర్మించడానికి సంబంధించిన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అవసరాలనుబట్టి, నీరు లభించడాన్నిబట్టి మొత్తం 200 బావులను త్రవ్వడానికి సంకల్పించారు.

వ్యవసాయ పరిశ్రమల సంస్థవారు మొత్తం 94 వేల రూపాయల వ్యయంతో 94 బావులను పునరుద్ధరించే కార్యక్రమాన్ని చేపట్టారు. అయిదు బ్లాకులలో హ్యాండ్‌బోర్ వెల్స్ పరికరాలను ఉపయోగిస్తున్నారు.

మొత్తం 105 బావుల నిర్మాణాన్ని నిర్వహిస్తున్నారు. మంచినీటి బావుల నిర్మాణానికి 13.73 లక్షల వ్యయంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. 182 రిగ్ బావులను నిర్మించడానికి. 103 కొంతవరకు పని జరిగిన బావులను పూర్తి చేయడానికి సంకల్పించారు.

బావులు 60 వేల రూపాయలు వ్యయం అవుతుందని అంచనా వేసిన రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. పంచాయతీరాజ్ శాఖ కేటాయించిన రిగ్గుద్వారా వెంకటగిరి తాలూకాలో 8 బావుల త్రవ్వకం ఇంతకుముందే పూర్తి అయ్యింది. గూడూరు తాలూకాలోని పల్లం ఫిర్కాలోను, రాపూరు, అత్మకూరు, ఉదయగిరి, కావలి వంటి మెట్ట తాలూకాలలో మరికొన్ని బావుల త్రవ్వాలని సంకల్పించారు.

ఈ జిల్లాకు కేటాయించిన దుస్థితి నివారణ తక్కావి ఋణాలు 7లక్షల రూపాయల వరకు పంచిపెట్టారు. పదిలక్షల రూపాయల మేరకు బ్యాంకింగ్ సంస్థలద్వారా, ప్రభుత్వ రంగంలోని ఇతర ఆర్థిక సంస్థలద్వారా వ్యవసాయ ఋణాలు పంపిణీ చేయాలని సంకల్పించారు.

65 లక్షల రూపాయల వ్యయంతో పంచాయతీరాజ్ సంస్థల ద్వారా కరవు నివారణ కార్యక్రమాలు చేపట్టడానికి కలెక్టరు ఒక పథకం రూపొందించారు. ఇందులో పూర్తి అయ్యే స్థితిలోవున్న, 21 లక్షల రూపాయలు వ్యయంఅయ్యే రక్షిత మంచి నీటి పథకాలుకూడా వున్నాయి. పి.డబ్ల్యు.డి. శాఖ క్రింద అమలుజరి

251 బహుమతులు గెలుపొందండి

బ్రహ్మాండమైన పాప్యులారిటీ పోటీ

ఎంట్రీఫీజు లేదు- మీరు బహుమతిని గెలుపొందగలరు

మొదటి బహుమతి: ఒక స్కూటరు లేక రిఫ్రిజిరేటర్ లేక ఒక టెలివిజన్ సెట్, రెండవ బహుమతి: (5) ఒక టేప్‌రికార్డరు లేక రేడియోగ్రామ్ ట్రాన్సిస్టర్ ధర రు. 425/— 3 వ బహుమతి: (45) నేషనల్ డీలక్స్ 3 బ్యాండ్ ఆల్‌వరల్డు హి-ఫి జపాన్ మోడల్ ట్రాన్సిస్టరు ధర రు. 270/— 4వ బహుమతి: (200) నేషనల్ జపాన్‌మోడల్ 3 బ్యాండ్ ఆల్‌వరల్డు ట్రాన్సిస్టరు ధర రు. 270/—.

మీరు చేయవలసినది

2 (రెండు) నుంచి 17 (పదిహేడు) వరకుగల అంకెలను పై గళ్ళల్లో వేసి నిలువుగా, అడ్డముగా, అంచుమూలగా ఎటుకూడినా మొత్తం 38 (ముప్పదిఎనిమిది) వచ్చునట్లు పూరించవలయును. ఒక అంకె ఒకసారి మాత్రమే ఉపయోగించాలి.

ఎంట్రెన్స్ ఫీజు: ఎంట్రీఫీజు లేదు—ఇది ఒక పాప్యులారిటీ పోటీ మాత్రమే

ఆఖరి పోస్టింగ్‌తేదీ: 6-10-72 ఫలితంతేదీ: 18-10-72

సహాయము కొరకు 34 మొత్తముగల నమూనా

1	12	8	13
15	6	10	3
14	7	11	2
4	9	5	16

పోటీకి నిబంధనలు: (1) సాదా కాగితం ఉపయోగించాలి. (2) సవరణలు, దిద్దులు కల ఎంట్రీలు అంగీకరించబడవు. (3) ప్రమోటర్ల తీర్మానము భాయమైనది మరియు చట్టబద్ధముగా న్యాయమైనది. ఈ పోటీ విషయములో ఇది ఒకముఖ్యమైన షరతు. (4) ఎంట్రీలయొక్క నక్రమము మా అఫిషియల్ సీల్డు సొల్యూషన్‌తో సరిపోల్చి బద్ధితముగా చూడబడును. నగదు బహుమతులు ఇవ్వబడవు. (5) మొదటి బహుమతి(1) మా అఫిషియల్ సొల్యూషన్‌తో సక్రమముగావున్నట్లు కనుగొనబడిన దానికి ఇవ్వబడును. (6) రెండవ బహుమతి (5) పైన అడ్డముగావున్న మూడు వరుసలలో సమానముగావున్న దానికి ఇవ్వబడును. (7) మూడవ బహుమతి:(45) మాఅఫిషియల్ సొల్యూషన్‌తో ఏ వరుసతోనైనా, సంఖ్యతోనైనా సమానముగా వున్న దానికి ఇవ్వబడును. (8) నాల్గవ బహుమతి: డ్రాలో లక్కీ ఎంట్రెంట్‌గా కనుగొన్న 200 మంది ఎంట్రెంట్స్‌కు ఇవ్వబడును. (9) గెలుపొందినవారు సరదు బహుమతులుపొందుటకు పోస్టేజీ,ప్యాకింగ్, టై పెన్సు ఫీజు చెల్లించాలి. (10) 3 మరియు 4 వ బహుమతులు పొందినవారు కూడా పైన తెల్పిన ఖర్చులతో కూడా ట్రాన్సిస్టరు ఖరీదులో సగం చెల్లించాలి. మరియు మా నిబంధనలకు, షరతులకు లోబడి వుండాలి. (11) ఎక్స్‌ప్రెస్ పోస్టు ద్వారా వలితములు పొందుటకు 45 పై. పోస్టలు స్టాంపులు పంపాలి. (12) మీ చిరునామా ఇంగ్లీష్ లేదా హిందీలో వ్రాయండి. (13) ఒక పటుంబముఒకఎంట్రీ మాత్రమే పంపాలి. (14) కటింగ్ లేక నిబంధనల కాపీ భవిష్యత్తులో ఉపయోగార్థము ఉంచుకోండి. (15) ఒకటి కంటే ఎక్కువ సరియైన ఎంట్రీలు (1 & 2 బహుమతులకు) వచ్చినచో బహుమతి వస్తువుల ధర సమానముగా పంచబడును.

Director—Contest Department :

HIND AGENCIES,

Kolhapur Road, Delhi-7.

శ్రేష్టమైన వానినే యెన్నుకోండి

టెక్స్మో

మోటారు పంపుసెట్లు

మోనోబ్లాకు సెట్లు









TEXMO

టెక్స్మో ఇండస్ట్రీస్

జ్ఞానాంబిక మిల్స్ పోస్టు, కోయంబత్తూరు

బ్రాంచి:

5, పార్క్ రోడ్,

విజయవాడ.

4-3-129, హిల్స్ స్ట్రీట్,

సికింద్రాబాద్-3. (ఆం. ప్ర.)

న్యూఢిల్లీలో జరగనున్న మూడవ అంతర్జాతీయ ఆసియా వాణిజ్య ప్రదర్శన స్థలాన్ని ప్రధాని ఇందిరా గాంధి తిలకించినప్పటి దృశ్యం

దేశ ఆర్థిక సుస్థిరతకు ఐదవ ప్రణాళిక దోహదం

కేంద్రమంత్రి శ్రీ మోహన్‌ధారియా ఆశాభావం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18—

ఐదవ పంచవర్ష ప్రణాళిక దేశ ఆర్థిక వ్యవస్థను కుదుటపర్చడంలో మార్పుకు, కదచిన ప్రణాళికలవల్ల ఏర్పడిన అసమానతలను తొలగించడానికి దోహదం చేయగలదన్న ఆశాభావాన్ని ప్రణాళికా శాఖ స్టేట్‌మంత్రి శ్రీ మోహన్‌ధారియా వ్యక్తం చేశారు.

పరిశ్రమల విషయంలో ఐదవ ప్రణాళిక పట్ల అనుసరించవలసిన వ్యూహం, ప్రణాళికలో పరిశ్రమల పాత్ర అన్న అంశంపై నే డిక్కడ జరిగిన ఒక సభలో ప్రసంగిస్తూ ఆయన అలా అన్నారు.

ప్రభుత్వం, ప్రయివేట్, సహకార, ఉమ్మడి రంగాల మధ్య పరస్పర సహకారంపై చాలా ఆధారపడివున్నదని. అయితే సోషలిస్టు లక్ష్యాలను దృష్టిలో వుంచుకొనినట్లయితే ప్రభుత్వ రంగం పాత్ర ఎల్లప్పుడు ప్రముఖంగానే వుంటుందని మంత్రి శ్రీ ధారియా అన్నారు.

మిగిలిన రంగాలన్ని మనం నిర్లక్ష్యించుకొన్న సామాజిక-ఆర్థిక విధానాల పరిధిలోనే పనిచేయవలసి వున్నదని ఆయన పేర్కొన్నారు.

ప్రజలకు అత్యవసరమైన కనీస అవసరాలను తీర్చడానికి పరిశ్రమలన్నిప్రాముఖ్యతల ప్రాతిపదికలపై చురుకుగా ఉత్పత్తి చేయాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ దేశంలో ఇంకా చాలామంది కనీస జీవనస్థాయికంటె హీనంగా జీవిస్తున్నారని. వారికి జీవనోపాధిని కల్పించడం అవసరమనికూడా శ్రీ మోహన్ ధారియా అన్నారు.

సరియైన జీవనోపాధి కల్పించడానికి అవకాశాలను సృష్టించేందుకు అయిదవ ప్రణాళికకు ప్రాధాన్యత నీయాలని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

1975వ సంవత్సరానికి 11 సంవత్సరాల లోపు వయస్సుగల వారందరికి ఉచిత విద్యా బోధన జరగాలన్నది, 1980 నాటికి 14 సంవత్సరాల పిల్లలను విస్తరింపజేయాలన్నది, కిలోమీటరు చుట్టుపట్ల ప్రస్తుతం మంచినీరు దొరకని 10 వేల గ్రామాలకు మంచినీటి సౌకర్యాలు కల్పించడం లక్ష్యాలనికూడా మంత్రి పేర్కొన్నారు.

విశాఖ లా కాలేజీ విద్యార్థులచే తరగతుల బహిష్కరణ

ఇరువురు విద్యార్థులపై ప్రత్యర్థివర్గం దౌర్జన్యం

జరిపినందుకు నిరసనగా

విశాఖపట్నం, సెప్టెంబర్ 18— ఒక వర్గానికి చెందిన విద్యార్థులు ఇరువురు విద్యార్థులను కొట్టినట్టు ఆరోపిస్తూ, అందుకు నిరసనగా ఇక్కడి న్యాయ కళాశాల విద్యార్థులందరూ నేడు తమ తరగతులకు హాజరు కాలేదు.

విద్యార్థి సంఘం ఎన్నికలలో విద్యార్థులలోని రెండు వర్గాల మధ్యవున్న విభేదాలే నేటి సంఘటనకు కారణంగా పేర్కొనబడుతున్నాయి.

పోలీసులు కేసు రిజిష్టరుచేసి దర్యాప్తు జరుపుతున్నారు. ముందు ముందు ఇంకా అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు యూనివర్శిటీ చుట్టుప్రక్కల బందోబస్తు చర్యలు తీసుకున్నారు.

ఉత్తర ప్రదేశ్ పరదలలో ఇరువురి మృతి

లక్నో, సెప్టెంబర్ 18— ఉత్తర ప్రదేశ్ పరదలలో ఇరువురు మరణించినట్టు ఇక్కడికి అందిన అధికార సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

ఏడాదిలో ఈజిప్టు, లిబియాల సంలీనం

సాదత్, గడాఫీల మధ్య ఒప్పందం

త్రిపోలి, సెప్టెంబర్ 18— ఈజిప్టు లిబియాలు ఒక ఏడాదిలో పూర్తిగా సంలీనం కావడానికి ఉద్దేశించిన ఒక ఒప్పందంపై ఈజిప్టు ప్రసిడెంట్ అన్వార్ సాదత్, లిబియా ప్రసిడెంట్ గడాఫీలు నేడు సంతకాలు చేశారు.

ఈ సంతకాలు జరిగిన వెంటనే త్రిపోలి నుంచి సాదత్ కయిరో వెళ్ళారు.

భారత ప్రభుత్వంచే వీసాల మంజూరు

ఉగాండా నుంచి బ్రిటన్ వెళ్ళేవారికి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18— బ్రిటిను పాస్‌పోర్టులతో ఉగాండాలో నివసిస్తూ బ్రిటన్‌లో ప్రవేశించడానికి సర్టిఫికెట్ గలవారు స్వదేశం తిరిగివెళ్ళే దోవలో తాత్కాలికంగా ఇండియాలో వుండడానికి వీసాలు ఇస్తారు.

ఇలా ఇండియాలో వుండడానికి కల్పించిన అవకాశం వారు బ్రిటన్‌కు వెళ్ళడానికి అభ్యంతరం కాదోదని స్పష్టీకరించారు.

ఇజ్రాయెల్ దాడిలో కొన్ని వందలమంది పౌరుల మృతి

బీరూట్, సెప్టెంబర్ 18— ఇజ్రాయెల్ సేనలు మొన్న దక్షిణ లెబనాన్‌పై దాడి చేసిన ఫలితంగా కొన్ని వందలమంది మరణించినట్టు, కొన్ని లక్షల లెబనాన్ పౌరులు విలువగల ఆస్తి నష్టపోయినట్టు "లిస్సాన్ అల్-హాల్" పత్రిక నేడు పేర్కొంటోంది.

మృతులు, గాయపడిన వారిని గురించి వివరాలు ఇంకా పూర్తిగా అందినందువల్ల ప్రభుత్వ తుది ప్రకటన చేయలేదని ఆ పత్రిక పేర్కొన్నది.

ఫిలిం ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ బోర్డు పునర్వ్యవస్థీకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18— ఫిలిమ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ల బోర్డును కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ పునర్వ్యవస్థీకరించింది. ఈ మార్పు అక్టోబర్ ఒకటవతేదీనుంచి అమలులోకి వస్తుంది.

శ్రీ బి. కె. కరంజియా ఈ బోర్డువైస్ చైర్మన్‌గా కొనసాగుతారు. శ్రీ ఎం. టి. వాసుదేవనాయర్, శ్రీమతి తారా జీ ఛబ్బన్, శ్రీ హృషికేశ్ ముఖర్జీ, డాక్టర్ వి. కె. నారాయణ్‌మీనన్, శ్రీ మోహన్‌రాకేశ్, శ్రీ ఎస్. ఆర్. పరీక్ ఈ బోర్డులో సభ్యులుగా వుంటారు.

ప్రధాని తనాకాతో ఎడ్వర్డు హీత్ చర్చలు

టోక్యో, సెప్టెంబర్ 18—బ్రిటిష్ ప్రధాని ఎడ్వర్డు హీత్ నేడు జపాన్ ప్రధాని తనాకాతో రెండున్నర గంటలపాటు చర్చలు జరిపారు.

తమ చైనా పర్యటన సందర్భంలో తాము జరపనున్న చర్చలను గురించి డాక్టర్ హీత్ నాయకులు ఎడ్వర్డు హీత్‌కు వివరించారు.

చైనా, జపాన్‌ల మధ్య మామూలు సంబంధాలు నెలకొనడం, మిత్రరాజ్యాలతో జపాన్ సంబంధాలు దెబ్బతినకోవని తనాకా చెప్పినట్టు ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

సోవియెట్ యూనియన్‌తో జపాన్ సంబంధాలు ఎలా మెరుగు పడుతున్నదీ శ్రీ తనాకా వివరించారు.

ఇండియా, పాకిస్తాన్ ప్రతినిధుల చర్చలు

"ప్రావా" పత్రికలో ప్రస్తావన

మాస్కో, సెప్టెంబరు 18— సిమ్లా ఒప్పందానికి అనుగుణంగా మామూలు సంబంధాలు నెలకొల్పుకొనడానికి ఇండియా, పాకిస్తాన్‌లు చైనాకొన్ని చర్యలు గురించి ప్రావ్దా నేడు తన పాఠకులకు తెలియజేసింది.

కాశ్మీర్‌లో వాస్తవాధీనరేఖ నిర్వచించడానికి రెండుదేశాల మధ్య ప్రస్తుతం జరుగుతున్న చర్చలపై ఇరువు సోవియెట్ జనరల్ లిస్టులు పంపిన నివేదికను ఆ పత్రిక ప్రచురించింది.

గాయపడిన పై దేశ, నిర్బంధంలో వున్న పౌరుల మార్పిడిని గురించి ఆ పత్రిక ప్రస్తావించింది.

సమితిలో బంగ్లా సభ్యత్వం సమస్య

జనరల్ అసెంబ్లీ అజెండాలో చేర్చడానికి ఉపసంఘం ఆమోదించే అవకాశం

న్యూయార్క్, సెప్టెంబర్ 18—

ఐక్యరాజ్యసమితిలో బంగ్లాదేశ్ సభ్యత్వం అవసరమని జనరల్ అసెంబ్లీ 27 వ సమావేశం ఎజెండాలో చేర్చాలంటూ యుగాస్లావియా చేసిన సూచనను చైనా ఎంత గట్టిగా ప్రతిఘటించినా సమితి జనరల్ కమిటీ ఆమోదించే అవకాశంవుంది.

జనరల్ కమిటీలో 25 దేశాలకు సభ్యత్వం వుంది.

భారత కాలమానం ప్రకారం బుధవారం రాత్రి 12.30 గంటలకు ఇక్కడ జనరల్ అసెంబ్లీ సమావేశం ప్రారంభ మవుతుంది.

జనరల్ అసెంబ్లీ ఎజెండాలో చేర్చదగు అంశాలను నిర్ణయించడానికి జనరల్ కమిటీ త్వరలో సమావేశమవుతుంది.

జనరల్ అసెంబ్లీ ఎదుటగల తాత్కాలిక ఎజెండాలో మొత్తం 101 అంశాలు వున్నాయి.

బంగ్లాదేశ్ సభ్యత్వం సమస్యను పునరవలోకించాలంటూ భద్రతా సంఘానికి యుగోస్లావియా చేసిన సిఫారసుకూడా 101 అంశాలలో ఒకటి.

ఆగస్టు 25 వ తేదీన భద్రతాసంఘం సమావేశమైనపుడు బంగ్లాదేశ్‌కు సమితి సభ్యత్వం సమస్యపై వీటోచేసిన చైనా ద్విక్రమంలో ఏమీ మార్పురాలేదని ఇక్కడి నుంచి హాజరైన ప్రతినిధులలో అధికశాతం పేర్కొన్నారు.

భుట్టో ప్రధానత్వంలో సన్నిహితంగా వుండాలన్న విధానానికి అనుగుణంగా చైనా యుగోస్లావియా ప్రతిపాదనను తీవ్రంగా గర్హిస్తున్నది. అయితే బంగ్లాదేశ్‌ను సమర్థించే దేశాలు లేకపోలేదు.

జనరల్ కమిటీలో యుగోస్లావియా తీర్మానాన్ని రష్యా, బ్రిటన్, చెకోస్లోవాకియా, పోలెండ్ తదితర దేశాలు సమర్థిస్తాయి.

మిటీలోగల 25 సభ్యదేశాలలో 16 దేశాలు బంగ్లాదేశ్‌ను ఇదివరకే గుర్తించాయి.

ఈ ఏడాదిని జనరల్ అసెంబ్లీ చర్చకు రాకుండా చేయడానికి చైనా, లిబియా, గినీలు శక్తివంచన లేకుండా కృషిచేస్తాయి.

జనరల్ అసెంబ్లీ సమావేశంలో మొదటి మూడు వారాలలో విధాన సంబంధమైన చర్చలు జరుగుతాయి. అందువల్ల అక్టోబరు అఖరివరకు బంగ్లాదేశ్ సమస్య ప్రస్తావనకు రాదని అనుకోవచ్చు.

రాష్ట్రపతి ఢిల్లీ ప్రయాణం

సికింద్రాబాద్ స్టేషన్ వద్ద ఘనంగా ఏర్పాట్లు

హైదరాబాద్, సెప్టెంబర్ 18— రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి. ఆయన భార్య శ్రీమతి సరస్వతి గిరి నేటి రాత్రి ఒక ప్రత్యేక రైలులో న్యూఢిల్లీ బయలుదేరి వెళ్ళారు. ఆయన ఇక్కడి బొలారంలోని రాష్ట్రపతి నిలయంలో నెల రోజులపాటు వున్నారు.

సికింద్రాబాద్ రైల్వే స్టేషనులో రాష్ట్రగవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్, ఉప ముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, మంత్రులు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్బోటే, శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు, మిలటరీ అధికారులు రాష్ట్రపతికి వీడ్కోలు చెప్పారు. శ్రీ గిరి ముకుళితహస్తాలతో కృతజ్ఞతలు తెలియజేశారు.

త్వరలో ఒరిస్సా మంత్రివర్గ విస్తరణ

ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ సత్పతి వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18— ఒరిస్సా మంత్రివర్గాన్ని త్వరలో విస్తరించనున్నట్టు ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ సత్పతి నేడిక్కడ వెల్లడించారు.

మంత్రివర్గంలోకి ఇంకా కొంతమందిని తీసుకొనవలసివున్నదని ఆమె విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. అయితే మంత్రివర్గ విస్తరణ ఎప్పుడు జరగగలదన్న విషయాన్ని ఆమె సూచించలేదు.

నాగార్జునసాగర్ రోటరీ క్లబ్బు

విజయపురిలో స్థాపన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయపురి, సెప్టెంబరు 19— స్థానిక పురప్రముఖులు, నరసరావుపేట రోటరీక్లబ్బు ప్రసిడెంటు శ్రీ కె.వి.ఆర్.కె. శర్మ అధ్యక్షతన రింగనాథరంగాలలో సమావేశమై విజయపురిలో "రోటరీక్లబ్బు"ను ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు.

స్పెషల్ రిప్రజంటేటివ్ శ్రీ ఎన్. వి. అప్పారావు క్లబ్బును ప్రారంభించారు.

ఇక్కడి క్లబ్బుకు "నాగార్జున నాగరు రోటరీ క్లబ్బు" అని నామకరణ చేశారు.

ఈ కింద వారిని కార్యవర్గంగా ఎన్నుకొన్నారు: అధ్యక్షులు. శ్రీ ఎస్.వి.ఎం. కృష్ణ, ఉపాధ్యక్షులు: శ్రీ ఎ రామలింగేశ్వరరావు, శ్రీ పి. వి. కృష్ణారావు. కార్యదర్శి: డాక్టరు పి. రామకృష్ణమూర్తి, సంయుక్త కార్యదర్శి: శ్రీ జి. జనార్దనరావు. కోశాధికారి. శ్రీ ఆర్. చంద్రశేఖరన్. సార్జంట్-ఎట్-ఆర్మ్స్: శ్రీ వి. లక్ష్మీనారాయణ. మరి ఏడుగురు డైరెక్టర్లు.

నరసరావుపేట రోటరీక్లబ్బు కార్యదర్శి శ్రీ వి. రవీంద్రనాథ్ కూడా సమావేశంలో ప్రసంగించారు. శ్రీ ఎన్. లక్ష్మీనారాయణ అభినందనలను తెలిపారు.

"పోలీస్ డ్యూటీ మీట్"

విజయవుపురి, సెప్టెంబర్ 19— వరంగల్లు, నల్గొండ, అదిలాబాద్, ఖమ్మం, కరీంనగరం జిల్లాలతో కలిసిన వరంగల్లు రేంజి 'పోలీసు డ్యూటీమీట్' మూడు రోజులపాటు నాగార్జునసాగరులో జరిగినది.

డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ పి. పి. జి. కృష్ణమాచార్యులు "డ్యూటీ మీట్"ను పోలీసు విభాగంలో వివిధ శాఖలలో నైపుణ్యతను అభివృద్ధి పరచడానికి ఉద్దేశించినదని తెలియజేశారు.

డ్యూటీమీట్‌లో గెలుపొందిన వారికి బహుమతి పత్రాలను నల్గొండ జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బయ్యఇస్తూ ఉద్యోగులు తమ అధికారాలను న్యాయంగా, సంయమనంతో ఉపయోగించవలెనన్నారు.

లాలాపేట నల్గొండ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ జనకరాజు స్వాగతం పలికారు.

వేలం ప్రకటన

విశాఖపట్నం ఫారెస్టు డివిజను

విశాఖపట్నం ఫారెస్టు డివిజనులో అమ్ముడు పోగా మిగిలిన వెదురు కూపులు, మరియు, ఇతర కూపులు ఏవైనా ఉంటే అవియు, మరియు విశాఖపట్టణము దగ్గరగా ఉండు ఫారెస్టు సెంటినరీ పార్కులో ఒక రేంటీసు తెరచి నడుపుటకు, మరియు తోపుడు బండ్లలో, ఐస్‌క్రీమ్ వగైరాలను అమ్ముటకు గల హక్కులను తే 25-9-72 వ తేదీ ఉదయం 11 గంటల నుండి విశాఖపట్నం జిల్లా ఫారెస్టు ఆఫీసరు వారిచేతగాని, వారిచే అనుమతింపబడిన ఏ ఇతర అటవీ శాఖాధికారి చేతగాని, బహిరంగముగా వేలం వేయబడును.

వివరములకై విశాఖపట్నం జిల్లా ఫారెస్టు ఆఫీసరు వారి కార్యాలయములోగాని దాని అనుబంధమైన ఫారెస్టు రేంజి ఆఫీసులోగాని పోస్టు ద్వారా లేక స్వయముగా సంప్రదించవచ్చును.

(సం) సి. వేణుగోపాల్

జిల్లా ఫారెస్టు ఆఫీసరు.

విశాఖపట్నం.

జిల్లా ఫారెస్టు ఆఫీసరు

లాగింగు డివిజనువారి కార్యాలయము, రాజమండ్రి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీ విభాగము

టెండరు నోటిఫికేషన్

కాకినాడ ఫారెస్టు డివిజను రంపచోడవరము అడ్డతీగల రెంటిలోగల 72—73 కలప కూపులలో అటవీశాఖ వారిచే నరుకబడియున్న సుమారు 3540 ఘన మీటర్ల కలపను రాజమండ్రి "సా" మిల్లుకు రవాణా చేయుటకు, లారీ యజమానుల నుండి 28—9—72 వ తారీఖు 3 గం. లోపున జిల్లా ఫారెస్టు ఆఫీసరు లాగింగు డివిజను, రాజమండ్రి వారికి చేరునట్లు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు రవాణా 20—2—73 లోగా పూర్తి కావలసి యున్నది.

వివరములు మరియు సీల్డు టెండరు ఫారములు అటవీ శాఖాధికారి లాగింగ్ డివిజను రాజమండ్రి వారి కార్యాలయము నుండిగాని, టి. బి. ఆఫీసు మారేడుమిల్లి ఫారెస్టు రేంజరుగార్ల నుండిగాని ఒక రూపాయి ప్రభుత్వ చలాన రసీదు దాఖలు పరచి వ్యక్తిగతముగా గాని, లిఖితపూర్వకముగా గాని పొందవచ్చును.

(సం) Md. సుల్తాన్ మొహియుద్దీన్,

జిల్లా ఫారెస్టు ఆఫీసరు,

లాగింగు డివిజను, రాజమండ్రి.

కొత్త ఏజెంటు

"ఆంధ్రజ్యోతి" దినపత్రిక, వారి పత్రికలను స్వంతదార్యతంపై విక్రయించుటకు ఈ క్రిందివారిని మా న్యూస్ వెండర్‌గా నియమించడమైనది.

20-9-72 నుండి

దుమారి పి. వెంకట సుబ్బమ్మ,

C/o లలా ఎంటర్‌ప్రైజస్,

తిరుపతి. చిత్తూరు జిల్లా.

సర్క్యులేషన్ మేనేజర్,

"ఆంధ్రజ్యోతి", విజయవాడ-10.

వర్గీకృత ప్రకటనలు

ఆదర్శ కుటుంబం

గృహమేధా స్వర్గసీమ అన్నా కార్యాలు మరి మీ ఇల్లు అలాగే వుందా ?

లేకుంటే చదవండి మా "ఆదర్శకుటుంబం" ఉచితప్రతులకు: పి.బి.1888, సికింద్రాబాద్-3

టెండరు నోటీసు

ఒంగోలు మునిసిపాలిటీ

ఒంగోలు మునిసిపాలిటీ లారీ A.P.G. 3049ను రిపేర్లుచేయుట, రీబోరింగుచేయుట, క్రొత్తగా సామానులు వేసి బాగుచేయుట మొదలగు రిపేరు పనులు చేయుటకుగాను సీలువేసిన టెండర్ల షెడ్యూలు ఫారములో కమీషనరు వారిచేగాని, వారి అనుమతి పొందినవారిచేగాని తే 12-10-72 వ గురువారము సాయంత్రము 4.00 గంటలకుగాని అంతకు ముందుగాని మునిసిపల్ ఆఫీసులో తీసుకొనబడును. అదే రోజు సాయంత్రము 4.30 గంటలకు హాజరైన టెండరుదార్ల ఎదుట తెరవబడును.

ప్రతి టెండరుదారుడు సదరు టెండరు చేయుటకు రు 300/-లు దరావత్తు మునిసిపల్ ఆఫీసులో చెల్లించి, రసీదుపొంది సదరు రసీదును టెండరు ఫారములో జత పర్చవలెను. నిర్ణీత సమయము తరువాత వచ్చిన టెండర్లు పరిగణింపబడవు.

షెడ్యూలు ఫారములు మునిసిపల్ ఆఫీసులు రు. 5/-లకు తే. 11.10.72 బుధవారము లోపల ఇమకట్టి పొందవలెను. టెండరు షరతులు తదితర వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలిసికొనవచ్చును.

(సం) జి. ఎ. విల్సన్, బి. ఎ.

కమీషనరు.

అయిదవ ప్రణాళికకు సోవియెట్ సహాయం

క్రెమ్లిన్ నాయకులతో చర్చలకు శ్రీ డి. పి. ధార్ మాస్కో పయనం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19—

ఇండియా అయిదవ ప్రణాళికకు సోవియెట్ యూనియన్ చేయనున్న సహాయం స్వరూప స్వభావాలను గురించి క్రెమ్లిన్ నాయకులతో చర్చలు జరపడానికి కేంద్ర ప్రణాళిక శాఖ మంత్రి శ్రీ డి. పి. ధార్ నేడు మాస్కో వెడుతున్నారు.

మాస్కోలో ఆయన వుండగా ఆర్థిక, సాంస్కృతిక, సాంకేతిక సహకారంపై ఇండో-సోవియెట్ జాయింట్ కమిషన్ ఏర్పాటుకోసం ఉద్దేశించిన ఒప్పందంపై సంతకం చేస్తారు.

అంతేగాకుండా ఆర్థిక, వాణిజ్య లంగాలపై పరస్పర ఆసక్తిగల అంశాలను గురించి సోవియెట్ అధికారులతో చర్చలు జరుపుతారు.

శ్రీ డి. పి. ధార్‌తోపాటు ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ ఎం. ఎస్. వాలియా, విదేశాంగ శాఖలో అడిషనల్ కార్యదర్శి శ్రీ బి. ఎస్. సన్యాల్, విదేశ వాణిజ్య మంత్రిత్వ శాఖలో ప్రత్యేక ఉద్యోగి శ్రీ కె. టి. సతరవాలా, అయిదవ ప్రణాళికకు చెందిన డాక్టర్ భగవాన్ ప్రభృతులు కూడా వెడతారు.

కడచిన ఆగస్టులో జరుగిన ఇండియా, సోవియెట్ యూనియన్ మధ్య శాంతి, మైత్రి, సహకార ఒప్పందంక్రింద ఈకమిషన్ ఏర్పాటు చేయాలని సంకల్పించారు.

శ్రీ ధార్ మాస్కోలో ఇండియాలో సోవియెట్ సహాయంతో వున్న ప్రాజెక్టులు పనిచేసేతీరు గురించి చర్చించగలరని అనుకుంటున్నారు.

అయిదవ ప్రణాళికలో సోవియెట్ యూనియన్ సహాయం స్వరూపస్వభావాలను గురించికూడా శ్రీ ధార్ చర్చలు జరుపుతారు. వార్షిక వాణిజ్య ప్రణాళికను, పరస్పర సౌకర్యాలను గురించికూడా వారు పరిశీలిస్తారు.

రెండు దేశాల మధ్య భవిష్యత్తులో వుండవలసిన వాణిజ్య సంబంధాలను గురించి కూడా శ్రీ ధార్ చర్చిస్తారు.

సోవియెట్ యూనియన్‌కు సంప్రదాయ సిద్ధమైన వస్తువులు ఎగుమతి గల అవకాశాలను గురించి భారతీయ ప్రతినిధివర్గం పరిశీలించగలదు.

జాసంపేటలో కుటుంబ నియంత్రణ భవనానికి శంకుస్థాపన

కొత్తగూడెం, సెప్టెంబరు 19- ఖమ్మం జిల్లా దూర్గంపాడు సమితి అధ్యక్షులు శ్రీ జర్కం నీలారావయ్య, జాసంపేట గ్రామంలో రు. 12 వేల వ్యయంతో నిర్మించే కుటుంబ నియంత్రణ ఉప కేంద్రానికి మొన్న శంకుస్థాపన చేశారు. శ్రీ పి. వెంకటేశ్వరరావు సమితి అధ్యక్షతవహించారు. బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ బి. వి. ఎస్. నరసింహారావు, శ్రీయుతులు రాజారావు, సుబ్బారావు, జి. ఎస్. నారాయణ ప్రభృతులు హాజరైనారు.

తిరుపతి పశువైద్య కళాశాల విద్యార్థుల సమ్మె విరమణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

తిరుపతి, సెప్టెంబరు 19— ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖమంత్రి శ్రీ కాలాని వెంకటరత్నం గారి "వెటర్నరీ డాక్టర్లందరు సాధ్యమైనంత వరకు ఉద్యోగావకాశాలను కల్పిస్తామన్న" హామీనాన్ని అనుసరించి తిరుపతి పశువైద్యశాల విద్యార్థులం దరు సమ్మెను విరమించి, వచ్చేనెల మూడవ తేదీనుంచి కళాశాలకు హాజరు కావలసిందిగా సమ్మె కార్యావరణ సంఘం తరపున శ్రీ త్రిహరి విజ్ఞప్తిచేశారు.

ఇండియా, పాకిస్తాన్ ప్రతినిధుల చర్చలు

"ప్రావా" పత్రికలో ప్రస్తావన

మాస్కో, సెప్టెంబరు 18— సిమ్లా ఒప్పందానికి అనుగుణంగా మామూలు సంబంధాలు నెలకొల్పుకొనడానికి ఇండియా, పాకిస్తాన్‌లు చైనాకొన్ని చర్యలు గురించి ప్రావ్దా నేడు తన పాఠకులకు తెలియజేసింది.

కాశ్మీర్‌లో వాస్తవాధీనరేఖ నిర్వచించడానికి రెండుదేశాల మధ్య ప్రస్తుతం జరుగుతున్న చర్చలపై ఇరువు సోవియెట్ జనరల్ లిస్టులు పంపిన నివేదికను ఆ పత్రిక ప్రచురించింది.

గాయపడిన పై దేశ, నిర్బంధంలో వున్న పౌరుల మార్పిడిని గురించి ఆ పత్రిక ప్రస్తావించింది.

శ్రీకాకుళం జిల్లాలో తీవ్ర దుర్భిక్షానికి తోడు తుపాను బీభత్సం

–కలెక్టర్‌చే సహాయక చర్యలు ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) శ్రీకాకుళం, సెప్టెంబరు 19—

జిల్లాలోనున్న తీవ్ర దుర్భిక్ష పరిస్థితులకుతోడు, ఇటీవల వచ్చిన తుపానువల్ల కొన్ని ఇళ్ళు దెబ్బతినడంతో జిల్లాలో ఆహార పరిస్థితి మరింత క్లిష్టమైంది.

కలెక్టర్ శ్రీ కె. పురుషోత్తంనాయుడు ప్రజలకు, ప్రత్యేకించి గిరిజనులకు, హరిజనులకు, మత్స్య పారిశ్రామికులకు, ఇతర దళిత వర్గాలకు ఆహారధాన్యాలు సప్లయి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకొంటున్నారు.

ఆహార వాణిజ్య సంస్థ. స్థానిక బియ్యం మిల్లుల నుంచి సెప్టెంబరు నెలలో ఇంత వరకు 1700 టన్నుల ఆహార ధాన్యాలను సంపాదించి చేశారు. ఇందులో 1340 టన్నుల బియ్యం, 100 టన్నుల జొన్నలు, 260 టన్నుల గోధుమలు వున్నాయి.

గత 10వ తేదీన తుపాను వీచడంవల్ల ఆ తరువాత భారీ వర్షాలు పడడంవల్ల జిల్లాలోని అనేక ప్రాంతాలలో దెబ్బతిన్న ఇళ్ళ మరమ్మతులకు తాత్కాలిక సహాయంగా దెబ్బతిన్న ప్రతి ఇంటికి 50 రూపాయలు తాత్కాలిక సహాయంగా ఇవ్వవలసిందని తాలూకా అధికారులకు కలెక్టరు అధికారాలు ఇచ్చారు. 15 వందల రూపాయల వరకు వ్యయం అయ్యే సహాయ కార్యక్రమాల ప్రతిపాదనలను ఆమోదించే అధికారం తహశీలుదారులకు, 5 వేల రూపాయలవరకు అధికారం డివిజన్ ఆఫీసర్లకు ఇచ్చారు.

కడపజిల్లా గ్రామంలో ముఠా కాల్పులలో ఇద్దరు మృతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 19— కడప జిల్లా మావిరెడ్డివల్లి గ్రామంలో గత శనివారంనాడు పి. ఈశ్వరరెడ్డి, అతని అనుయాయులు జరిపిన కాల్పుల ఫలితంగా రామన్న, ఓబులేసు అను ఇద్దరు వ్యక్తులు మృతిచెందినట్లు ఇక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన వర్తమానంవల్ల తెలుస్తున్నది.

నిందితులు ఈశ్వరరెడ్డి తదితరులు పరారీలో వున్నారు.

జిల్లా పోలీసు సూపరింటెండెంట్ స్వయంగా కేసును దర్యాప్తు చేస్తున్నారు.

రాజమండ్రిలో పంచవటి డీలక్స్ టూరిస్టు హోటల్

ప్రముఖ సినీ నటుడు శ్రీ రామారావు చే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, సెప్టెంబరు 19— పంచవటిడీలక్స్ టూరిస్టుహోటల్‌కు నిన్న ఇక్కడ ప్రముఖ సినీనటుడు ఎన్.టి. శ్రీ రామారావు ప్రారంభోత్సవం చేశారు.

టూరిజం శాఖ, రాష్ట్ర ఆర్థిక సహాయక సంస్థ తోడ్పాటుతో ఈ ప్రాంతంలో ఇటువంటి అధునిక హోటల్ నిర్మించినందుకు శ్రీ కోగంటి విశ్వేశ్వరరావును ఆయన అభినందించారు.

సినిమా, హోటల్ పరిశ్రమలకు ఉమ్మడి లక్ష్యం వుందని, సౌకర్యాలు, వినోదం కల్పించడంద్వారా ప్రజలను ఆకర్షించడం, ప్రజల ఆదరణపై ఆధారపడడం ఆ లక్ష్యమని శ్రీ రామారావు అన్నారు.

రాష్ట్ర సహకారశాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు బృందావన్ రూఫ్‌గార్డెన్‌కు, మూడవ అంతస్తులో విహారంగ రంగస్థలానికి ప్రారంభోత్సవం చేశారు.

రాజమండ్రి పండితారాధక, యాత్రా కేంద్రాలలో ఇటువంటి హోటళ్ళ నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యత, ప్రోత్సాహం ఇస్తుందని మంత్రి చెప్పారు.

రోడ్డురైలు బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావడంతో రాజమండ్రి ప్రాధాన్యత పెరుగుతుందని, అందువల్ల వినోదయాత్రల విషయంలో ఇటువంటి టూరిస్టు హోటళ్ళు ప్రధాన స్థానం ఆక్రమిస్తాయని మంత్రి చెప్పారు.

శాసనసభ్యుడు శ్రీ బత్తుల మల్లికార్జునరావు, వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ ఎ.సి. రెడ్డి సభలో ప్రసంగించారు.

శ్రీ కోగంటి విశ్వేశ్వరరావు అతిథులకు స్వాగతం పలకారు. ఉత్తమ చిత్ర నిర్మాత, శ్రీ విశ్వేశ్వరరావు సోదరుడు శ్రీ కోగంటి కుటుంబరావు వందన సమర్పణ చేశారు.

హరిజన, గిరిజన కాలనీల నిర్మాణం

లోగడ రద్దు అయిన ప్రాంతాలలో కొనసాగుతుందని శ్రీ మండలి వెల్లడి

కోట, సెప్టెంబరు 19—

హరిజన, గిరిజన కాలనీలు నిర్మించకుండా, వాటిని రద్దుచేసిన ప్రాంతాలలో ఆ కాలనీలు నిర్మించే ప్రతిపాదనకు అధిక ప్రాధాన్యమివ్వడం జరుగుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమం, మత్స్య పరిశ్రమ శాఖల మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు ఇటీవల ఇక్కడ సమితి ఆఫీసులో జరిగిన సభలో ప్రసంగిస్తూ హామీ యిచ్చారు.

నెల్లూరుజిల్లాలో వెయ్యి ఇళ్లు నిర్మించే కార్యక్రమాన్ని విరమించుకోవడం, వాటిని ఇతర జిల్లాలకు కేటాయించడం జరిగిందని తెలియచేశారు.

జిల్లాలో కాలనీల నిర్మాణం చురుకుగా సాగని కారణాన ఈ చర్య తీసుకున్నట్టు మంత్రి పేర్కొన్నారు.

సబ్సిడీ పొందే అన్ని హాస్టళ్ళను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనడానికి సుమారు 50 లక్షల రూపాయల మొత్తం అవసరమై వున్నదని, ప్రస్తుత పరిస్థితులలో వాటిని తీసుకోవడం ప్రభుత్వానికి సాధ్యంకాదని, అయితే, సరిగా నిర్వహించబడని హాస్టళ్ళు ఏమైనా వుంటే, వాటి పరిస్థితికి ప్రభుత్వం గమనించి వాటి నిర్వహణకు తగు చర్యలు తీసుకొంటుందని ఆయన చెప్పారు.

భూముల స్వాధీనం కార్యక్రమం చురుకుగా కొనసాగకపోవడానికి గల కారణాలను మంత్రి వివరించారు.

వ్యక్తిగత తగాదాలకు, స్పర్థలకు స్వస్తి చెప్పి, దుర్బల వర్గాలవారి అభ్యున్నతికి సమైక్యకృషి కొనసాగించవలసిందని మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు అనధికారులకు విజ్ఞప్తిచేశారు.

తొలుత కోట పంచాయతీ సమితి అధ్యక్షులు మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావుకు స్వాగతం చెప్పారు.

జరుగుమిల్లి గ్రామంలో రక్షిత మంచినీటి సరఫరా పథకం అమలుజరగడానికి, దానివల్ల కోట హరిజనవాడకు ప్రయోజనం చేకూరడానికి తోడ్పడవలసిందని ఆయన మంత్రిని కోరారు.

వంజివాక గ్రామ హరిజనులకు విడిగా శ్మశాన భూమి ఏర్పాటుకు అధికారులు సత్వర చర్యలు తీసుకొనేటట్టు చూడాలని వంజివాక సర్పంచ్ శ్రీ టి. రాఘవరెడ్డి మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావును కోరారు.

భూముల స్వాధీనానికి సంబంధించిన నిబంధనలను సడలించాలని శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి మంత్రికి విజ్ఞప్తి చేశారు.

మంత్రికి గ్రామస్థులు మెమొరాండాలు సమర్పించారు.

మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు కోట సమితి కార్యాలయంలో జరిగిన సమావేశానికి రావడానికి ముందు గ్రామంలోని గవర్నమెంట్ (బాలుర) హాస్టల్‌కు ప్రారంభోత్సవం చేశారు. సమావేశం అనంతరం ఆయన వాకాడు గ్రామానికి వెళ్ళి అక్కడి వివిధ విద్యా సంస్థలను, హాస్టళ్ళను స్థానిక హరిజనవాడను సందర్శించారు.

వాకాడు విద్యా సంస్థలవద్దకు మంత్రి రాగా, ఆయనకు ఎమ్మెల్సీ శ్రీ ఎన్. బాలకృష్ణారెడ్డి, నార్లమెంటు సభ్యుడు శ్రీ ఎన్. జనార్దనరెడ్డి స్వాగతం చెప్పారు.

తొలుత మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు నెల్లూరుపల్లి గ్రామానికి వెళ్ళి ఇటీవలి అగ్నిప్రమాదంలో అక్కడ పరశురామప్రతిమ అయిన ఇళ్ళ పరిస్థితిని పరిశీలించారు.

మంచినీటి వసతి

నెల్లూరు జిల్లా కోవూరు పంచాయతీ సమితికి చెందిన ముదివర్తి గ్రామ పంచాయతీలోని భద్రాచలం గ్రామంలో రు. 16 వేల ఖర్చుతో రూపొందించిన నీటి సరఫరా పథకానికి మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు ఈ నెల 16 న ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభలో మంత్రి ముదివర్తి గ్రామంలోని 28 మంది అర్హులైనవారికి ఇళ్ళ స్థలాల పట్టాలను పంపిణీ చేశారు.

ముదివర్తి గ్రామానికి చెందిన శ్రీ పి. ఆదినారాయణ రెడ్డి గ్రామంలో అప్పర్ ప్రైమరీ స్కూలుకు భవనం నిర్మించడానికి 10 వేల రూపాయల మొత్తాన్ని విరాళం యిచ్చారు. విరాళం మేరకు చెక్కును ఆయన మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావుకు అందచేశారు.

మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు చెక్కును స్వీకరించి, దాత విరాళానికి ప్రశంసించారు. గ్రామం సర్పంచ్ శ్రీ డి. సుబ్బరామిరెడ్డి, సమితి అధ్యక్షుడు శ్రీ కె. వెంకట్రామిరెడ్డి వివిధ ప్రగతి కార్యక్రమాల నిర్వహణ పట్ల చూపుతున్న శ్రద్ధాసక్తులను మంత్రి ప్రస్తావించి, వారికి అభినందనలు తెలిపారు.

సభలో మంత్రి శ్రీ ఎం.వి. కృష్ణారావు ఇంకా మాట్లాడుతూ, హరిజనులు, గిరిజనులు ఇతర దుర్బల వర్గాలవారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు.

సభకు శాసనసభ్యుడు శ్రీ పి. రామచంద్రారెడ్డి అధ్యక్షతవహించారు.

శ్రీ కె. వెంకట్రామిరెడ్డి (అధ్యక్షుడు) మంత్రికి సమర్పించిన మెమొరాండంలో ప్రతి పంచాయతీలోను చౌక దుకాణాలను నెలకొల్పి కరవు పనులను ప్రారంభించాలని కోరారు.

సభలో శ్రీయుతులు కె. వెంకట్రామిరెడ్డి, ఎం. నారాదాస్ (ఎం. ఎల్. ఎ) కూడ మాట్లాడారు.

తొలుత గ్రామ సర్పంచ్ శ్రీ పి. సుబ్బరామిరెడ్డి మంత్రికి, సభికులకు స్వాగతం చెప్పి, రక్షిత నీటి సరఫరా పథకం వివరాలను తెలిపారు.

తొలుత మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావుకు ఇనమడుగు, లేగుంటపాడు, పేగూరు, ముడివర్తి, ఓటుకూరు గ్రామాలలోని హరిజనులు, గిరిజనులు తదితర దుర్బలవర్గాల వారు అందచేసిన మెమొరాండాలలో ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, కాలనీలు నిర్మించాలని, బంజరు భూములకు పట్టాలు మంజూరు చేయాలని కోరారు.

ఓటుకూరులో జరిగిన సభలో మంత్రి శ్రీ కృష్ణారావు మాట్లాడుతూ బైస్తవారికి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల గురించి వివరించారు. వాటిని సరిగా వినియోగించుకోవాలని ఆయన బైస్తలకు విజ్ఞప్తి చేశారు.

సభలో మంత్రి శ్రీ బి. కృష్ణారెడ్డి బైస్తల తరపున ఒక మెమొరాండం సమర్పించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీ కె. శంకరరెడ్డికూడా పంచాయతీ తరపున ఒక మెమొరాండం అందజేశారు.

ముదివర్తి గ్రామం యూత్ లీగ్ నాయకుడు శ్రీ డి. సుధీర్ కుమార్‌రెడ్డి వందన సమర్పణ చేశారు

నెల్లూరుజిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ పి. సిహెచ్. వెంకటపతిరాజు, పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ టి. రామచంద్రరావు మత్స్య పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టరు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి తదితర అధికారులు మంత్రి శ్రీ ఎం. వెంకటకృష్ణారావు వెంట వున్నారు.

"ఆహారధాన్యాల ధరలు పెంచవలదు"

వ్యాపారస్థులకు నంద్యాల సబ్ కలెక్టర్ హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నంద్యాల, సెప్టెంబర్ 19— తీవ్ర దుర్భిక్ష పరిస్థితులలో ఆహారధాన్యాలు దొంగ నిల్వలు చేయవలదని, ధరలు పెంచవలదని వ్యాపారస్థులను స్థానిక సబ్ కలెక్టర్ శ్రీ ఎస్. గోపాలరావు నిన్న హెచ్చరించారు. హోటళ్ళలో ఆహార పదార్థాల ధరలు కూడా ఆయన హోటళ్ళ యజమానులను పెంచవలదని కోరారు.

పట్టణంలో మరికొన్ని చౌక డిపోలు ప్రారంభించవలసిందని పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ బి. గోవిందరావు సబ్ కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

తాము ఆహార ధాన్యాల ధరలు పెంచబోమని, దొంగ నిల్వలు చేయబోమని వ్యాపారస్థుల తరపున శ్రీ టి. వీరయ్య హామీ ఇచ్చారు.

పాత రేట్లకు నిత్యావసర వస్తువులు అమ్మేటట్టు ఒప్పించడానికి తహశీలుదారు శ్రీ పి. వి. శేషయ్య వ్యాపారస్థుల, హోటళ్ళ యజమానుల సమావేశం ఏర్పాటు చేశారు.

పెదవాల్తేరులో ప్రత్యర్థి వర్గాల మధ్య సంఘర్షణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, సెప్టెంబర్ 19 — పెదవాల్తేరులో నిన్నరాత్రి రెండు వర్గాలమధ్య జరిగిన కొట్లాటసందర్భంలో పాశవికచర్యలు జరిగినట్టు తెలుస్తున్నది. ఒక శ్రీ రొమ్ములను కోసివేసినట్టు, కొంతమందికి కత్తిగాయాలు తగిలినట్టు తెలుస్తున్నది. నిన్నటి వరకు పోలీసులనుంచి పూర్తి వివరాలు తెలియలేదు. దర్యాప్తు కొనసాగుతున్నది.

ఇంజనీరింగ్, సైన్సు రంగాలలో పురోగతి

అవసరాలకు తగినట్టుగాలేదని విశాఖలో వైస్–అడ్మిరల్ కృష్ణన్ వెల్లడి

విశాఖపట్నం, సెప్టెంబర్ 19—

భారతదేశం ఇంజనీరింగు, సైన్సు రంగాలలో ఎంతో అభివృద్ధిని సాధించినప్పటికి, దానిని ఇప్పుడు దేశంలో పెరిగిపోతున్న ప్రజల అవసరాలతో పోల్చిచూస్తే మనం సాధించిన ఈ విజయం బహుస్వల్పమైనదని తెలుస్తుందని విశాఖపట్నంలోని తూర్పు నౌకాదళాల ప్రధానాధికారి వైస్ అడ్మిరల్ శ్రీ ఎన్. కృష్ణన్ ఈ నెల 15 న ఇక్కడ జరిగిన ఇంజనీర్ల అయిదవ వార్షికోత్సవంలో చెప్పారు.

ఇంజనీర్ల సంఘం విశాఖపట్నం సబ్ సెంటర్ ఆధ్వర్యాన ఇక్కడ జరిగిన ఇంజనీర్ల అయిదవ వార్షికోత్సవానికి స్థానిక సబ్ సెంటర్ అధ్యక్షుడు శ్రీ వి. ఎల్. ఎన్. రావు అధ్యక్షతవహించారు.

ఈ ఉత్సవంలో వైస్ అడ్మిరల్ ఎన్. కృష్ణన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

సభలో వైస్ అడ్మిరల్ కృష్ణన్ ఇంకా మాట్లాడుతూ, సమాజంలో ఇంజనీర్లకు ఇవ్వవలసిన విలువను వారికి యివ్వడం లేదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. దేశంలోని ఇంజనీరింగ్ పట్టభద్రులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, ఇబ్బందులను ఆయన ప్రస్తావించి, అవి క్రమేణా సద్దుబాటుకాగలవన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కర్తవ్య నిర్వహణలో కీర్తిశేషులు 'భారత రత్న' మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఉత్తమ ఆదర్శాలను, ఆశయాలను పాటించాలని ఆయన ఇంజనీర్లకు విజ్ఞప్తి చేశారు.

సభాధ్యక్షులు శ్రీ వి.ఎల్.ఎన్.రావుమాట్లాడుతూ విశాఖపట్నంలోని ఇంజనీర్ల సంఘం సబ్ సెంటర్ చరిత్రను సంక్షిప్తంగా జరిగిన కృషిని, సాధించిన అభివృద్ధిని వివరించారు.

ఈ సబ్ సెంటర్‌లో 310 మంది కార్పొరేట్ సభ్యులు, 155 మంది ఇంజనీరింగ్ పట్టభద్రులు (ఇంజనీరింగు) విద్యార్థులు సభ్యులుగా వున్నారని అన్నారు.

తర్వాత హిందుస్తాన్ షిప్‌యార్డుకు చెందిన కర్నల్ జి. ఎస్. దాత్‌పాల్ కీర్తిశేషులు భారత రత్న ఎం. విశ్వేశ్వరయ్య జీవిత విశేషాలను ఆయన దేశానికి చేసిన సేవలను వివరించి, అయనకు నివాళులు అర్పించారు.

తొలుత వైస్ అడ్మిరల్ ఎన్. కృష్ణన్ భారత రత్న విశ్వేశ్వరయ్య ఛాయా చిత్రాన్ని పుష్పమాలతో అలంకరించారు.

ఇంజనీర్ల సంస్థ సబ్ సెంటర్ కార్యదర్శి శ్రీ ఎం. జి. రాజు వందన సమర్పణ చేశారు.

కేరళ ఆహార మంత్రి శ్రీ పాల్ మజీ రాష్ట్రంలో కొన్ని రాజకీయ పక్షాలు అధిక ధరలను వ్యతిరేకంగా ప్రారంభించిన ఆందోళనలను విరసిస్తూ, అవి వినియోగదారులలో నిల్వచేసే ధోరణిని పెంచడానికి మాత్రమే తోడ్పడగలవని వ్యాఖ్యానించారు.

ఎందువల్ల బ్రూ అంత ప్రజాదరణ పొందినది?

ఒక్క బ్రూ మాత్రమే స్ట్రాంగ్ మరియు కాఫీ సువాసన కలిగియున్నది



బ్రూ-సరసమైన ధరకు లభించు చిక్కని, స్ట్రాంగ్ ఇన్‌స్టంట్ కాఫీ

OBM 2711 811 TEL

★ సినిమా ప్రకటనలు ★

తప్పక చూడండి!

పటమట శ్రీ దుర్గామహాల్‌లో
సంపూర్ణ రామాయణం
(పూర్తి రంగుల చిత్రం)
శోభన్‌బాబు, రంగారావు, గుమ్మడి, చంద్రకళ, జమున

9 పండంటి కాపురం
కృష్ణ సమర్పించు బహుమతి చిత్రం
జి. హనుమంతరావు
శ్రీవిష్ణు దేవస్థానం: పిల్లలమర్రి
లక్ష్మీ ఫిలింస్

నేడే చూడండి
శ్రీ పద్మాలయ మూవీస్
అగ్నిపరీక్ష
కృష్ణ, విజయనిర్మల

సుభాషితే త్రిపుర్నాథ్
విధి దంపతులు
నిర్మాత: కె. హేమాంబరధరరావు
లక్ష్మీ ఫిలింస్

నేడే చూడండి
ఉత్తమ చిత్ర
మనసు-మాంగల్యం
నాగేశ్వరరావు, జమున

రాజకుమారిలో 98వ రోజు
రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్
దత్తపుత్రుడు
నాగేశ్వరరావు, వాణిశ్రీ
నిర్మాత: టి. కృష్ణమూర్తి,
దర్శకుడు: టి. ఎల్. బాబు.
బి. ఎస్‌సి.

తప్పక చూడండి!
పతకమూరు సుబ్బరాయుడు సమర్పణ
భానుమతిగారి
కన్నతల్లి
కథ: ఓలేటి కాంతారెడ్డి
ఆత్మీకథనం: టి. మధుసూదనరావు
సంగీతం: పెండ్యాల
లక్ష్మీ ఫిలింస్

మీకు నచ్చేకథ!
మీరు మెచ్చిన తారలు!
మీరు కోరే మధుర సంగీతం!
మీ వినోదం కోసమే ఈ చిత్రం!!
చూడండి! ఇన్‌స్పెక్టర్ భార్య
తారకరామ
చితిశ్
THARAKARAMA

సౌభాగ్యకళా చిత్రవారి
తప్పక చూడండి!
శభాష్ పాపన్న
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత: డి. రామారావు * భాగ్యదర్శకత్వం: షహీద్‌లాల్

దెయ్యాలు అపకారం చేస్తాయని అంటారు!
కాని-గాలిదెయ్యమైన పాపన్న చాలా ఉపకారం చేశాడు!
మరి పాపన్న-దెయ్యమా? దేవుడా?
Geetha
LAKSHMI
లక్ష్మీ ఫిలింస్

హైదరాబాద్‌లో సహస్ర చండీయాగం

నిర్వహణకు శ్రీ పూరీ శంకరాచార్య సంకల్పం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 19— విశ్వకళ్యాణార్థం నగరంలో సహస్రచండీమహాయాగం చేయుటకు నిశ్చయించినట్టు జగద్గురువు శ్రీ పూరీ శంకరాచార్య నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఎగ్జిబిషన్ మైదానంలో వచ్చే నెల తొమ్మిదవ తేదీనుంచి 15 వ తేదీవరకు జరిగే ఈ యాగంలో ఒక వేయిమంది వేదాధ్యయనపరులు ఋత్విక్కులుగా వుంటారని శ్రీ శంకరాచార్య విన్నపత్రికావ్రతినిధులకు తెలియజేశారు.

దేశంలోని అన్ని ప్రాంతాలనుంచి, కాశీ, ఆంధ్రప్రదేశ్‌ల నుంచి ఎక్కువ సంఖ్యలో ఋత్విక్కులు పాల్గొంటారు.

ఈ యాగంలో వేయి యజ్ఞకుండాలలో క్రతువు జరుగుతుంది.

యజ్ఞానికి అర్చుఅయ్యే 40 వేల రూపాయలు వివిధ ధార్మికసంస్థలనుంచి, వ్యక్తిగతంగాను వస్తున్నట్టు ఆయన తెలియజేశారు.

ఈ సమ్మేళనంలో, పాల్గొనడానికి భారతదేశంలోని అన్ని సంప్రదాయాలకు చెందిన పీఠాధిపతులను ఆహ్వానిస్తున్నట్టు శ్రీ పూరీ శంకరాచార్య తెలియజేశారు.

తొలుత గ్రామ సర్పంచ్ శ్రీ పి. సుబ్బరామిరెడ్డి మంత్రికి, సభికులకు స్వాగతం చెప్పి, రక్షిత నీటి సరఫరా పథకం వివరాలను తెలిపారు.

తొలుత మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావుకు ఇనమడుగు, లేగుంటపాడు, పేగూరు, ముడివర్తి, ఓటుకూరు గ్రామాలలోని హరిజనులు, గిరిజనులు తదితర దుర్బలవర్గాల వారు అందచేసిన మెమొరాండాలలో ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, కాలనీలు నిర్మించాలని, బంజరు భూములకు పట్టాలు మంజూరు చేయాలని కోరారు.

ఓటుకూరులో జరిగిన సభలో మంత్రి శ్రీ కృష్ణారావు మాట్లాడుతూ బైస్తవారికి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల గురించి వివరించారు. వాటిని సరిగా వినియోగించుకోవాలని ఆయన బైస్తలకు విజ్ఞప్తి చేశారు.

సభలో మంత్రి శ్రీ బి. కృష్ణారెడ్డి బైస్తల తరపున ఒక మెమొరాండం సమర్పించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీ కె. శంకరరెడ్డికూడా పంచాయతీ తరపున ఒక మెమొరాండం అందజేశారు.

ముదివర్తి గ్రామం యూత్ లీగ్ నాయకుడు శ్రీ డి. సుధీర్ కుమార్‌రెడ్డి వందన సమర్పణ చేశారు

నెల్లూరుజిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ పి. సిహెచ్. వెంకటపతిరాజు, పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ టి. రామచంద్రరావు మత్స్య పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టరు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి తదితర అధికారులు మంత్రి శ్రీ ఎం. వెంకటకృష్ణారావు వెంట వున్నారు.

శ్రీకాకుళవాణి

సెప్టెంబరు 21, గురువారం

విజయవాడ

ఉ॥ 7.30 సంస్కృత పరిచయం. 7.45 సుబ్బన్న సంగీత్, 8.20 షేక్ నాగూర్ సోదరులు–నాదస్వరం; తిరిగి మధ్యాహ్నం 1.30 లకు వినవచ్చు: మ॥ 12–05 శంకరీకృష్ణన్ తిరిగి రాత్రి 10 లకు వినవచ్చు: సా॥ 6–30 సరస్; 8.30 లలితసంగీతం. తిరిగి 9–15 కూడా వినవచ్చు: 9.30 రసమంజరి.

హైదరాబాద్–ఎ

ఉ॥ 7.15 సంగీత శిక్షణ. 7.30 సంస్కృత పరిచయము. 7.45 లలితసంగీతం. తిరిగి రాత్రి 8.15 కు వినవచ్చు. మ॥ 12.05 వాద్యసంగీతం. 1.30 పాకాల సావిత్రీదేవి. సా॥ 5.30 వి. ఎ. పసారే. 8.00 మనలోమనం. 9.30 రసమంజరి.

హైదరాబాద్ – బి

ఉ॥ 7.05 లలిత సంగీతం. 7.50 యూనివర్సిటీకే తల్పాకేలియే. 9.00 వి.ఎ. పసారే. సా॥ 5.30 కర్ణాటక సంగీతం. 7.20 భారతదర్శిని.

మద్రాస్ – ఎ

ఉ॥ 7.25 సంగీత పంజరి. 7.45 ఎన్. వాసుదేవన్–గాత్రం. మ॥ 12.04 వి. పద్మావతి–వీణ. తిరిగి మధ్యాహ్నం 3.04 కు వినవచ్చు. 12.50 మెర్లిశై. 1.30 ఎం.ఎస్. వైద్యనాథన్. తిరిగి 2.30 కు వినవచ్చు. సా॥ 5.04 టి. ఎస్. వేంకట అయ్యర్. 8.04 మీనాక్షీరామకృష్ణన్ 10.30 ఇన్నిశై.

మద్రాస్–బి

ఉ॥ 7.45 భక్తిగీతాలు. సా॥ 6.30 మహిళా మండలి. 7.15 ఇతర భారతం. 8.25 అంజలి.

మీకు నచ్చేకథ!
మీరు మెచ్చిన తారలు!
మీరు కోరే మధుర సంగీతం!
మీ వినోదం కోసమే ఈ చిత్రం!!
చూడండి! ఇన్‌స్పెక్టర్ భార్య
తారకరామ
చితిశ్
THARAKARAMA

శుభాకాంక్షలు

తెలుగు సినీ విసీలాకాసవు దృవతార ఆంధ్రుల అభిమాన హీరో నటసార్వభౌమ్

పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారి

49 వ జన్మదిన శుభ సందర్భమున వారికివే మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

ఇట్లు

ఎ. ఎన్ ఆర్ కల్చరల్ అసోసియేషన్, నంద్యాల.

ప్రెసిడెంట్: ఎం. సుబ్బరాయుడు, సెక్రటరీ: కె. వి. సుబ్బయ్య, ట్రెజరర్: ఎల్ సి.కొత్తూరుశెట్టి.

కావలెను

ప్రముఖ దినపత్రికలో సర్క్యులేషన్ ఇన్‌స్పెక్టర్లుగా పని చేయుటకు అనుభవము. అర్హతలుగల వ్యక్తులు కావలెను. విద్యార్హతలు, పూర్వపు అనుభవము తెల్పుతూ దరఖాస్తులు ఈ నెలాఖరులోగా ఈ క్రింది అడ్రసుకు పంపవలెను.

బాక్సు నెం. 1157, కేరాఫ్ ఆంధ్రజ్యోతి, బందరురోడ్డు, విజయవాడ, 520010.

వైద్య నిపుణుల రాక

చర్మ వ్యాధులు, ఆస్తమా, నరముల బలహీనత నిపుణులు

మా ప్రధాన సిద్ధవైద్యులు డాక్టర్ ఆర్. వి. రాజన్ గారు(ఆర్.ఎం.పి. (ఇండి) ఎస్.ఎం.పి.) క్రింది కేంద్రములకు ప్రతినెల వస్తున్నారు. తామర, బొల్లి, తెల్లమచ్చ, మేహమచ్చలు, సవామేహం, ఆస్తమా, దగ్గు, రొమ్ముకాసం, నరముల బలహీనత, ధాతు బలహీనత, జీవిత సుఖం లేనివారు వెంటనే మా వైద్యులను సంప్రతించి మందులు పుచ్చుకొనండి.

సంప్రదించే వేళ : ఉ॥ 8 నుండి సా॥ 4 వరకు—సంప్రతింపునకు ఫీజు రు. 3-00

ప్రతి నెల	బసచేసే ప్రదేశం
20	ఖమ్మం—శేషమహల్ లాడ్జి (మైసూర్ కేఫ్) బస్‌స్టాండ్ దగ్గర.
21	రాజమండ్రి—శాంతి నివాస్, మెయిన్ రోడ్.
22	తాడేపల్లిగూడెం—శాంతినివాస్, రైల్వేస్టేషన్ ఎదురుగా.
23	విజయవాడ—మోడరన్ కేఫ్, సామరంగం చౌక్.
24	గుంటూరు—ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్ రోడ్.
25	నరసరావుపేట — శ్రీనివాస లాడ్జి, తాలూకా ఆఫీసు వద్ద.
26	ఒంగోలు—హోటల్ అభిలాష్, మెయిన్ రోడ్.
27	నెల్లూరు — శ్రీ కోమల లాడ్జి, జె. బి. వీధి.
28	తిరుపతి—హోటల్ భీమాస్, రైల్వే స్టేషన్ వద్ద.

Karthikeya Vaidyasalai,
PALANI. Tamil Nadu.

ఆంధ్రజ్యోతి వచిత్ర వారపత్రిక చదవండి.

"పాలస్తీనా ప్రజలకు సమైక్యంగా మద్దతు"

అరబ్ దేశాలకు ప్రెసిడెంట్ సాదత్, లిబియా నాయకుడు గడాఫి విజ్ఞప్తి

కయిరో, సెప్టెంబర్ 19—

ప్రస్తుతం ఇజ్రాయెల్, అమెరికా చర్యలనుంచిపాలస్తీనాప్రజల రక్షణకు అరబ్ దేశాలు సమైక్యచర్య గైకొనాలని అన్వర్ సాదత్, గడాఫీ విజ్ఞప్తి చేశారు.

సాచిక్ ట్రిపోలి పర్యటన సందర్భంలో జరిపిన చర్చలపై ప్రకటనచేస్తూ ఈ నాయకులు ఏ విజ్ఞప్తి చేశారు.

ఈ చర్చలలో వీరు లెబనాన్, సిరియాలపై ఇజ్రాయెల్ దాడిగురించికూడా చర్చలు జరిపారు.

గ్రామస్తులపై, పౌరులపై, శరణార్థుల శిబిరాలపై పాలం బాంబులను, అమెరికన్ బాంబులను వేయడం ద్వారా ఇజ్రాయెల్ చేస్తున్న నేరాలు, దౌర్జన్య చర్యలు పాలస్తీనా ప్రతిఘటనను అంతమొందించడానికి పాలస్తీనా ప్రజలను నిర్మూలించడానికి ఉద్దేశించినవని ఆ ప్రకటనలో వివరించినట్టు కయిరోలోని మధ్యప్రాచ్య వార్తా సంస్థ వెల్లడించింది.

అమెరికా ఇజ్రాయెల్‌ను సమర్థించడం ద్వారా దురాక్రమణను ప్రోత్సహిస్తున్నారని వీరు ప్రకటించారు

సిరియా, లెబనాన్‌లపై ఇజ్రాయెల్ దాడులకు సంబంధించి అమెరికా అదేశానికి రాజకీయ మద్దతునివ్వడం, ఇజ్రాయెల్ పెద్దరిస్సు చర్యలను ప్రోత్సహించడమేనని పేర్కొన్నారు.

పాలస్తీనా ప్రతిఘటన హక్కును సమర్థించడంద్వారా పాలస్తీనా ప్రజలకు మద్దతు నిస్తామని సాదత్ గడాఫీ ప్రతిన చేశారు.

ఇజ్రాయెల్ దురాక్రమణను ప్రోత్సహించడానికి అరబ్ వనరులను దుర్వినియోగం చేయడంద్వారా అమెరికా సాగిస్తున్నచర్యల పట్ల ప్రపంచ ప్రజల అసంతృప్తినివ్యక్తం చేయాలని సూచించారు.

యూదుల పాలనకు, సామ్రాజ్యవాద శక్తులకు అరబ్ ప్రజలు లొంగిపోరని ఉభయ నాయకులు స్పష్టంచేశారు.

గెరిల్లాల రహస్య స్థావరాలను, కేంద్రాలను గురించి వివరాలు తెలుసుకొనడమే తమ దాడుల లక్ష్యమని ఆ లేఖలో పేర్కొన్నారు.

పౌరులకు ఇబ్బంది కలిగే చర్యలను వీలైనంత వరకు విడనాడాలన్న అదేశాల ప్రకారమే తమ సైనికులు వ్యవహరించారని ఆ లేఖలో వివరించారు. ఒక గ్రామంలో గెరిల్లాలేరని తెలుసుకున్నపుడు ఇజ్రాయెలీ సేనలు ఆ గ్రామంలో ప్రవేశించలేదని వివరించారు.

"శాంతి చర్చలకు అవకాశంలేదు"

మధ్యవర్తి ద్వారా మధ్య ప్రాచ్యంలో శాంతి చర్చలను తిరిగి ప్రారంభించడానికి ఆమోదించబడిన ప్రాతిపదికలేదని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి కర్ట్‌వాల్డ్‌హీం చెప్పారు.

గత సంవత్సరం జనరల్ అసెంబ్లీ సమావేశాల అనంతరం డారింగ్ ఆయా దేశాలతో జరిపిన సంప్రతింపులను గురించి వాల్డ్‌హీమ్ వివరించారు.

అయినప్పటికి కృషి కొనసాగుతుందని ఆయన జనరల్ అసెంబ్లీకి సమర్పించిన నివేదికలో ప్రకటించారు.

Raka REGD. PENS & BALL PENS

Manufacturers ASHOK TRADING CO.

35A, BOMBAY TIMBER MARKET, REAY ROAD, BOMBAY-10

విపణివీధి

విజయవాడ

విజయవాడ, సెప్టెంబర్ 19—

బులియన్ మార్కెట్

వెండి 1 కి. గ్రా.	512-00
వెండి 10 గ్రా.	5-15

కొబ్బరి కాయలు (1000)

విజయవాడలో	440-00
పాలకొల్లులో	410-00
అమలాపురంలో	400-00

ధాన్యం

అక్కుళ్ళు	100 కి. గ్రా.	79-33
నెంబర్లు		—

బియ్యం

అక్కుళ్ళు	100 కి. గ్రా	123-00
నెంబర్లు		149-00

అపరాలు

కందులు		150-00
మినుములు	(కొత్తవి)	205-00
పెసలు		164-00
శనగలు		128-00
వేరుశనగకాయ		—
వేరుశనగ పప్పు		—
వేరుశనగ నూనె		500-00
ధనియాలు		160-00

మద్రాసు మార్కెట్టు (ఓపెనింగ్)

మద్రాసు, సెప్టెంబర్ 19—

వేరుశనగపప్పు	192-00
వేరుశన్యనూనె	460-00
వేరుశనగపిండి	51-00
అముదంనూనె	320-00

"శ్రీ బృందావన్ హోటల్"

ఉప ముఖ్యమంత్రి శ్రీ సుబ్బారెడ్డిచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 19 — ఉప ముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేటి ఉదయం ఇక్కడ అబిడ్స్ రోడ్డులో "శ్రీ బృందావన్ హోటల్"కు లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు.

ఈ ఉత్సవం నిరాడంబరంగా జరిగింది. ఎవరి ప్రసంగాలు లేకపోవడం ఒక విశేషం. పెక్కు మంది అధికారులు, అనధికారులు ఉత్సవానికి హాజరైనారు.

మాజీ కేంద్రమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి కూడా వచ్చారు.

హోటల్ యజమానులు శ్రీ పి. గోపాల కృష్ణారెడ్డి, శ్రీ పి. సూర్యనారాయణరెడ్డి అతిథులకు స్వాగతం చెప్పారు.

ధర్మ అప్పారావు కాలేజీ, నూజివీడు.

మా కాలేజీలో 31 మార్చి 1973 వరకు అసిస్టెంట్ ఫిజికల్ డైరక్టరుగా పని చేయుటకు ఫిజికల్ ఎడ్యుకేషను డిప్లొమా/డిగ్రీ కలిగి పట్టభద్రులైన అభ్యర్థులను, కెమిస్ట్రీ డిమాన్‌స్ట్రేటరుగా పనిచేయుటకు మూడవ తరగతి ఎం.ఎస్‌సి. గాని మొదటి తరగతి లేక రెండవతరగతి బి. యస్‌సి. గాని ప్యాసైన అభ్యర్థులను తమ దరఖాస్తులు ఈనెల 25 వ తేదీలోగా మాకు పంపుచు నకళ్లు ఆంధ్ర యూనివర్శిటీ రిజిస్ట్రారుగారికి పంపవలెను. దరఖాస్తులు పంపినవారు ది 1-10-72 (ఆదివారం) ఉదయము పది గంటలకు కాలేజీలో ఇంటర్వ్యూకు రావలెను.

ఎట్టోజు మాధవాచార్యులు యమ్. ఏ.,
ప్రిన్సిపాల్ అండ్ కరెస్పాండెంట్.

సెప్టెంబర్ 23 విడుదల! ఉదయం ఆటతో

జీవితాని దివాని

జయభాదురి-రణధీర్‌కపూర్ నిరూపరాయ్-బలరాజ్‌సహాని

సంగీతం: R.D.బర్మన్

దర్శకత్వం: నరేంద్రబేడి

శ్రీవిజయలక్ష్మీ పిక్చర్స్

రేపు విడుదల!

ఈ దిగువ కేంద్రములలో ఉదయం ఆటతో ప్రారంభం!

విజయవాడ	—	రామాటాకీస్ & వెంకటేశ్వర(ఎ.సి.)
గుంటూరు	—	నాజ్ థియేటర్
నెల్లూరు	—	శ్రీరామ్ (ఎ. సి) థియేటర్
విశాఖపట్టణం	—	లక్ష్మీటాకీస్
రాజమండ్రి	—	వెంకట నాగదేవి పిక్చర్‌ప్యాలెస్
విజయనగరం	—	ఎస్. సి. ఎస్. థియేటర్
అమలాపురం	—	రమా పిక్చర్ ప్యాలెస్
భీమవరం	—	శ్రీనివాస మహల్
గుడివాడ	—	శరత్ టాకీస్
మచిలీపట్టణం	—	బృందావన్ టాకీస్
తెనాలి	—	స్వరాజ్ టాకీస్
శ్రీకాకుళం	—	శ్రీ రామకృష్ణా థియేటర్
ఏలూరు	—	వెంకట్రామా టాకీస్
అనకాపల్లి	—	రమణ పిక్చర్ ప్యాలెస్
★		★
హైద్రాబాద్	—	దీపక్ మహల్
సికింద్రాబాద్	—	చిత్రాణి
వరంగల్	—	రామాటాకీస్
ఖమ్మంమెట్	—	వెంకట లక్ష్మీ టాకీస్
★		★

23-9-72 నుండి ఉదయం ఆటతో ప్రారంభం

కడప	—	సాయిబాబా మూవీల్యాండ్
కర్నూలు	—	సాయిబాబా టాకీస్
తిరుపతి	—	ఐ. ఎస్. మహల్

అతి త్వరలో — కాకినాడ

ప్రసాద్ కంబైన్స్ సమర్పించు

శభాష్ బేబి

నిర్మాత-దర్శకుడు: నందమూరి ప్రసాద్

ఆంధ్ర: అపరాజిత, సీడెడ్: జయలక్ష్మి, నైజాం: కేతినేని ఫిలిమ్స్.

మానవుడు-దానవుడు

కథ, స్క్రీన్‌ప్లే, నిర్మాత: పి. చిన్నపరెడ్డి M.Sc., దర్శకత్వం: పి. చంద్రశేఖరరెడ్డి B.A.,



ఇది ఉషశ్రీ వారి చిత్రం!

మాటలు: మోదుకూరి జాన్సన్ B.A., B.L.,
పాటలు: డా॥ సి. నారాయణరెడ్డి, దాశరథి, ఉషశ్రీ
భాష్యం: కె. సుఖదేవ్
కళ: వి. సూరన్న B.A.,.....కూర్పు: వి. అంకిరెడ్డి
సహనిర్మాతలు: బి. ఇన్నారెడ్డి M.Sc., పి. ప్రకాశ్‌రెడ్డి (B.Sc.,)
సంగీతం: అశ్వద్ధామ
నైరోజ్ డిస్ట్రిబ్యూటర్స్: అనిత్ ప్రభాస్ ఎంటర్‌ప్రైజెస్
విడుదల: నవయుగ

VEEKAY

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao